S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకకే.. మన పత్రిక    తెలుగు దినపత్రిక

సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 61 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 13 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

- లోయలో పడ్డ బస్సు..
- పదిమంది దుర్మరణం
- చింతూరు ఆస్పత్రికి
- క్షతగాత్రుల తరలింపు
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం
- చేసిన సీఎం చంద్రబాబు

అల్లూరిజిల్లా : అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను

మిగతా 2 లో

## బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి



2

- మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్, మంత్రులు

## దేశంలో రెండుదశల్లో జన గణన

### రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం



- డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం
- పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
- బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
- పీఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
- నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
- రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు.. వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

04






## హైదరాబాద్‌లో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

### నేడే మెస్సీ x రేవంత్ ఫ్రెండ్లీ మ్యాచ్


- 2500 మంది పోలీసులతో భారీ భద్రతా వలయం
- మెస్సీకి జెడ్ కేటగిరి భద్రత....
- గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియానికి
- దేశ, విదేశాల నుంచి తరలివస్తున్న సెలబ్రిటీలు
- ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు
- పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్

02



## సీఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమాచారం



## లోకాయుక్త అమలులో విఫలం

మరోమారు దీక్షకు అన్నా హజారే నిర్ణయం

స్వగ్రామం రాలేగావ్ సిద్ధిలో 30న దీక్ష

.. వివరాలు 2లో



## భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య

.. వివరాలు 2లో



## పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది

పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

.. వివరాలు 3లో

## తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు

- ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు
- ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం
- జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ



హైదరాబాద్ : ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ

మిగతా 2 లో



## విజన్‌తో ముందుకెళ్తున్నాం..

- అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి
- గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం
- కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

**విశాఖపట్టణం :** ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు

మిగతా 5 లో

## తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

3

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

## సీఎం రేవంత్, కేటీఆర్‌లతో వేర్వేరుగా భేటీ

**హైదరాబాద్,డిసెంబర్12 :** నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు. జూబ్లీ హిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన అఖిలేశ్.. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు. అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేర్వేరు పార్టీల్లో ఉన్నా యాదవులంతా ఒక్కటేనని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలుసుకున్నట్లు చెప్పుకొచ్చారు. సదర్ సమ్మేళనానికి గొప్పగా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూపీలో బీజేపీని వెనక్కి నెడుతున్నామని.. ఏపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ వచ్చేది కాదని అఖిలేష్ యాదవ్ తెలిపారు.

# తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ంఎ టూల్స్?జ్గీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్ఛేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యులతో పాటు సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుద్ధప్రకాశ్ జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

## ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్క్‌ల ధ్వంసంపై విచారణ

**హైదరాబాద్,డిసెంబర్12 :** ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించ నుంది.

# హైదరాబాద్‌లో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

**2500 మంది పోలీసులతో భారీ భద్రతా వలయం**


**మెస్సీకి జెడ్ కేటగిరి భద్రత....**

**గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియానికి**

**దేశ, విదేశాల నుంచి తరలివస్తున్న సెలబ్రిటీలు**

**ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు**

**పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్**




**హైదరాబాద్, డిసెంబర్ 12 :** ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆ÷-జబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

# సీఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

## మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమాచారం



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహూల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెస్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం**

**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు**





అల్లూరిజిల్లా : అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భాంరతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి

**అల్లూరిజిల్లా :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు.అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్బ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

**ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా**

**బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా**

**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు**

**పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా**

**తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు**

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు**

**వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్**



**హైదరాబాద్,డిసెంబర్12 :** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఎర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా.

వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు దిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.

## కాంగ్రెస్ హామీలే తప్ప అమలు లేదు

### పాతబస్తీ జనంబాటలో కవిత విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్12 :** హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణ గుట్ట నియోజకవర్గాల్లో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జనంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సైదాబాద్‌లో స్టీల్‌బ్రిడ్జి పనులను పరిశీలించి ఐదేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడం దారు-ణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిందేమీ లేదని విమర్శించారు. పాతబస్తీలో పర్యటిస్తే గోతులమయంగా మారిన రోడ్లు, 30ఏళ్ల క్రితం వేసిన మ్యాన్‌హోళ్లు తప్ప నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు కనిపించడం లేదన్నారు. పురాణ షహర్ కాదు.. హమారా షహర్ అని, అందరితో సమానంగా అభివృద్ధి జరగాలని కోరారు. గౌలిపురా ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలన్నారు. పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం తక్కువ బ్జడెట్ ఇచ్చి చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించారు. ముసారాంబాగ్ చౌరస్తాలో ఎ?సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దానిపై ఆధారపడిన చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదముందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం విద్యార్థులకు స్కూటీలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. యాకుత్ పుర నియోజకవర్గం సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, చింతల బస్తీల్లో కవిత ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చినా బస్తీల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు దుర్భర జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు శైలజా గౌడ్, రాధాకృష్ణ, ఆశిశ్ దూబె, సాయి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ఇలాఖాల్లో బిఆర్ఎస్ గెలుపు

### పలుచోట్ల స్వల్ప తేడాతో ఓడిన అభ్యర్థులు

**హైదరాబాద్,డిసెంబర్12 :** వేలం పాటల ఏకగ్రీవాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించినా.. ప్రజాక్షేత్రంలో మాత్రం గులాబీ పార్టీ పలుస్థానాల్లో సత్తా చూపింది. హోరాహోరీగా సాగిన తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధికార కాంగ్రెస్ పార్టీకి ముచ్చెమటలు పట్టించారు. గులాబీ సైన్యం పోటీచేసిన ప్రతి పంచాయతీలో పోటీ నువ్వా-నేనా అన్నట్టు సాగింది. సంఖ్యాపరంగా కాంగ్రెస్ పార్టీకి పంచాయితీల సంఖ్య కొద్దిగా మెరుగ్గా ఉన్నట్టు కనిపించినా.. ఆ పార్టీకి గ్రామాల్లో 56శాతం వ్యతిరేక ఓట్లు పడ్డట్టు ఎన్నికల ఫలితాలను బట్టి తెలుస్తున్నది. సూర్యాపేట జిల్లా లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించారు. మేజర్ గ్రామ పంచాయతీకి బీఆర్ఎస్ బలపరిచిన 95 ఏండ్ల రామచంద్రారెడ్డి తిరుగులేని ఆధిక్యం కనబరిచారు. భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సొంత గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నేత మడకం జోగయ్య 84 ఓట్ల తేడాతో గెలిచారు. మంత్రి సీతక్క సొంత జిల్లా ములుగు మేజర్ గ్రామ పంచాయతీ ఏటూరునాగారంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకులమర్రి శ్రీలత 3,230 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 60 శాతంకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. జడ్చర్ల, భద్రాచలం, షాద్‌నగర్, మహబూబాబాద్, ఇంకా అనేక నియోజవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ సొంత గ్రామాల్లో సర్పంచ్‌లను గెలిపించుకోలేకపోయారు.తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4,236 గ్రామ పంచాయతీల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 396 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 3,834 గ్రామ పంచాయతీలకు గురువారం ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్ ఏకగ్రీవం చేసుకున్న మేజర్ పంచాయతీలను వేలం పాటల ద్వారానే కొనుగోలు చేసినట్టు తెలుస్తున్నది. గులాబీ పార్టీ 1,345 చోట్ల విజయం సాధించినట్టు వార్తలు అందాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు కేవలం 10ఓట్ల లోపు తేడాతో 50కి పైగా గ్రామాల్లో ఓటమి చవిచూసినట్టు తెలిసింది. 20 ఓట్ల తేడాతో ఓడిన గ్రామాలు 150కిపైగానే ఉన్నట్టు తెలుస్తున్నది. వచ్చే సాధారణ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తామని కలలు కంటున్న బీజేపీ కేవలం 186 గ్రామ పంచాయతీలకే పరిమితమైంది. ఏ రాజకీయ పార్టీ మద్దతు లేకుండానే పోటీ చేసిన అభ్యర్థులు 524 పంచాయతీల్లో విజయం సాధించారు.

## గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ అత్యాచారం

### ఫిర్యాదుతో పోలీసులు అరెస్ట్

**హైదరాబాద్,డిసెంబర్12 :** హైదరాబాద్ నగరంలోని జేఎన్టీయూలో దారుణం చోటు చేసుకుంది. గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగిక దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మరీ బాధితురాలిని ప్రొఫెసర్ వంచించాడు. ఉద్యోగం నుంచి తీసేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతూ.. భయపెడుతూ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. చివరకు బాధితురాలి కాపురాన్ని కూడా కూల్చేశాడు కీచక ప్రొఫెసర్. వర్క్ ఉందంటూ బాధితురాలిని అర్ధరాత్రి వరకు తనతోనే ఉంచుకున్నాడు ప్రొఫెసర్. దీంతో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో బాధితురాలు ఒంటరిగా ఉంటోంది. అంతేకాకుండా ఆమె ఒంటరితనాన్ని అవకాశంగా మలుచుకుని శారీరకంగా, మానసికంగా ప్రొఫెసర్ మరింతగా వేధింపులకు గురిచేశాడు. తన ఛాంబర్‌లో కూడా బాధితురాలిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. రోజు రోజుకు ప్రొఫెసర్ వేధింపులు అధికమవడంతో బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ప్రొఫెసర్ వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయించింది. దీంతో నిందితుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రముఖ విశ్వ విద్యాలయంలో జరిగిన ఈ ఘటనపై విద్యార్థులు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## భార్యాభర్తల మధ్య గొడవలు

### మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు

**పటాన్‌చెరు,డిసెంబర్12 :** సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మామను అల్లుడు కత్తితో పొడిచి చంపడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి బీరంగూడ కమాన్ సమీపంలో నివాసముండే చంద్రయ్య (58)ను అల్లుడు రామకృష్ణ కత్తితో పొడిచి హతమార్చాడు. రామకృష్ణకు భార్యకు మధ్య మనస్పర్థలు రావడంతో గత మూడు నెలలుగా భార్య తల్లి గారి ఇంటి వద్ద ఉంటున్నది. గురువారం సాయంత్రం చంద్రయ్య ఇంటికి రామకృష్ణ వచ్చి భార్యతో గొడవ పడుతుండగా చంద్రయ్య వారిని వారించాడు. ఆగ్రహానికి గురైన రామకృష్ణ అంతు చూస్తానని ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి చంద్రయ్యను పొడిచి హత్య చేశాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

**44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ**

**వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది**

**పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు**



**హైదరాబాద్,డిసెంబర్12 :** పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకోలేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

## కేశవరావు, పోచారం తదితర 9మందికి కేబినేట్ హోదా..

### ఎర్రోళ్ల శ్రీనివాస్ కేసుపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్,డిసెంబర్12 :** కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టులో బిఆర్ఎస్ నేత సవాల్ చేశారు. ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని ఏరోళ్ల శ్రీనివాస్ వివరించారు. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వేసిన పిల్‌తో పాటు బీఆర్ఎస్ పిటిషన్లను కలిపి వచ్చే వారంలో విచారణకు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీక్రి ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

### ఉత్తరాది నుంచి శీతలగాల తాకిడి... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్,డిసెంబర్12 :** తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారి తెలిపారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. రెండ్రోజుల పాటు శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. పొగ మంచు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

# దేశంలో రెండుదశల్లో జనగణన

**డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం**
**పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు**
**బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు**
**పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు**
**పీఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం**
**నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్**
**ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు**
**రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక**
**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు.. వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ :** చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన ప్రక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడా నికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించను న్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేం దుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్స హించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడా నికి ఆమోదం ఇచ్చింది. . చిన్న ఉపగ్రహాలను ప్రయోగించ డానికి వీలుగా తమిళనాడులోని కులశేఖర పట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపునకు ఆమోదం అలభించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి-మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేం దుకు, 50 ప్రధాన, మధ్యస్థ నీటిపా రుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు ఇవ్వనున్నారు. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధనం పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# భారత పౌరసత్వం వదులుకున్న 9లక్షల మంది

**పార్లమెంటుకు వెల్లడించిన విదేశీ వ్యవహారల మంత్రి**

**న్యూఢిల్లీ :** గత ఐదేళ్లలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంటులో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విదేశీ పౌరసత్వాన్ని పొందుతున్న భారతీయుల సంఖ్య మరింత పెరిగిందని.. గడిచిన ఐదేళ్లలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని కేంద్రమంత్రి కీర్తివర్ధన్ సింగ్ పేర్కొన్నారు.భారత పౌరసత్వం విషయంలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వాన్ని వదులుకొనే వ్యక్తుల వార్షిక రికార్డులను ప్రభుత్వం భద్రపరుస్తోందని తెలిపారు. ఆ రికార్డుల ప్రకారం.. 2011-2019 మధ్య 11,89,194 మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నారని తెలిపారు. గత 14 సంవత్సరాల్లో భారత్‌లోని 20 లక్షలకు పైగా ప్రజలు తమ పౌరసత్వాన్ని వదులుకొన్నట్లు డేటా సూచిస్తోంది. దీంతో విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకునే భారతీయుల సంఖ్యలో పెరుగుదల కనిపిస్తున్నట్లు విదేశాంగ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాల కోసం భారత్ యువత నకిలీ గల్ఫ్ ఉద్యోగ ఆఫర్లకు ఆకర్షితులై అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల బారిన పడుతున్నారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇటీవల ఇటువంటి కేసులు తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటిలో చాలావరకు సోషల్ మీడియాలో ఉద్యోగ ఆఫర్లను నమ్మడంతోనే మొదలవుతున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇటువంటివి నివారించడానికి సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ప్రకటనల ద్వారా విదేశాంగ శాఖ యువతకు అవగాహన కల్పిస్తోందన్నా రు. నమోదు కాని ఏజెంట్లపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 2025 నాటికి 3,505 నమోదుకాని ఏజెంట్ల వివరాలను ఇ-మైగ్రేట్ పోర్టల్‌లో పొందుపరిచామన్నారు.

## కేంద్రమాజీమంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

**సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు**



**ముంబై :** కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు. పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు.ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

## పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

**కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?**

**న్యూఢిల్లీ :** ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్లముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది. సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్టీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధీ ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

# విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

మొదటి పేజీ తరువాయి

సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ ఈ సందర్భంగా ప్రస్తావించారు. కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు. ఇటీవల ఇండిగో సంక్షోభ సమయంలోనూ టికెట్ ధరలను నియంత్రించిన సంగతిని పార్లమెంట్‌కు తెలియజేశారు. ఈశాన్య, దక్షిణాదిలోని 25 రూట్లలో టికెట్ల ధరలను స్థిరంగా ఉంచేందుకు 'ఫేర్ సే ఫుర్సత్' స్కీమ్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఏవియేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని, అంతే తప్ప కేవలం ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే దేశంలో విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

# లోకాయుక్త అమలులో విఫలం

**మరోమారు దీక్షకు అన్నా హజారే నిర్ణయం**

**స్వగ్రామం రాలేగావ్ సిద్ధిలో 30న దీక్ష**

**పుణె :** మరోమారు నిరాహారదీక్షకు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే సిద్ధమవుతున్నారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే వెల్లడించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఈ చట్టం చాలా కీలకమని.. అయితే పదే పదే హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు 88 ఏళ్ల హజారే తెలిపారు. ఇప్పుడు తాను చేపట్టే నిరాహార దీక్షయే తన ఆఖరి నిరసన అవుతుందేమోనన్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్నా హజారే 2022లో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేశారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో నిరసనను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ఓ కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర శాసనసభలోని ఉభయ సభలు ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాయి. అయితే.. ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఫడణవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో తాను నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఇన్నేళ్లవుతున్నా మహారాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయట్లేదో తెలియట్లేదని విమర్శించారు.

# భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

**సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం**

**అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య**

**న్యూఢిల్లీ :** ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీంకోర్టు శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రతిగా..అయితే మనం అందర్ని చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది.

భూకంపం సంభవించినప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

# 75లోకి అడుగిడిన తలైవా రజనీకాంత్

**ప్రధాని మోడీ ప్రత్యేక అభినందనలు**

**చెన్నై :** సూపర్ స్టార్ రజనీకాంత్ శుక్రవారం 75వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తలైవాకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం రజనీకాంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. '75వ పుట్టినరోజు సందర్భంగా తిరు రజనీకాంత్‌జీకి శుభాకాంక్షలు. ఆయన నటన ఎన్నోతరాలుగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. తన స్టైల్‌తో ఎన్నో ప్రశంసలు పొందారు. విభిన్న పాత్రలు చేస్తూ సినిమా ఇండస్ట్రీలో శాశ్వత స్థానాన్ని సొంతం చేసుకున్నారు. 75వ పుట్టినరోజు చేసుకుంటోన్న సంవత్సరంలోనే ఆయన ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తికావడం విశేషం. ఆయన ఇలానే మంచి ఆరోగ్యంగా ఉంటూ ప్రేక్షకులను అలరించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# పాక్‌లో సంస్కృతం పట్ల మోజు

**లాహోర్ వర్సిటీలో బోధన**

**లాహోర్ :** పాక్‌లో ఆసక్తికర పరిణామం వెలుగులోకి వచ్చింది. దేశ విభజన తరువాత తొలిసారిగా లాహోర్ యూనివర్సిటీ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్‌లో సంస్కృతం కోర్సును ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు మహాభారతం, భగవద్గీతలోని సంస్కృత శ్లోకాలను నేర్చుకుంటున్నారు. ఈ కోర్సును ఫోర్మన్ క్రిస్టియన్ కాలేజ్ ప్రొఫెసర్ షహీద్ రషీద్ ముందుండి నడిపిస్తున్నారు.మొదట్లో సంస్కృతంపై మూడు నెలల పాటు నిర్వహించిన వర్క్‌షాపునకు మంచి స్పందన రావడంతో పూర్తిస్థాయి యూనివర్సిటీ కోర్సును ప్రారంభించామని తెలిపారు. 2027 నుంచి ఏడాది కాల వ్యవధి గల పూర్తిస్థాయి కోర్సును కూడా అందించే యోచనలో ఉన్నామని అన్నారు. దక్షిణాసియా ఉమ్మడి సాహిత్య చరిత్ర తెలుసుకునే దిశగా ఇది కీలక ముందడుగు అని వ్యాఖ్యానించారు. సంస్కృతం అంటే ఏదో ఒక మతానికి సంబంధించినది కాదని, ఈ ప్రాంత ఉమ్మడి సాంస్కృతిక చరిత్ర అని అన్నారు.

# విజన్‌తో ముందుకెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళు తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు.కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు

అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది.



కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ఫ్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

## డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

### కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్

ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టిక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెడెట్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్-4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని,





పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భాంరతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి

### మృథుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

### ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్, మంత్రులు

**అల్లూరిజిల్లా :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు.అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి ఆత్మ శాంతించాలని భగవంతుడును ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# మరోమారు ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. డిసెంబర్ 18,19 తేదీల్లో ఆయన న్యూఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు వెలగపూడి సచివాలయంలోని హెలిప్యాడ్ నుండి విజయవాడ ఎయిర్‌పోర్టుకు ఆయన చేరుకుంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఎయిర్‌పోర్టు నుండి ఢిల్లీకి సీఎం చంద్రబాబు బయలుదేరి వెళ్లనున్నారు. ఆ రోజు రాత్రి 7.45 గంటలకు ఆయన ఢిల్లికి చేరుకుంటారు. అనంతరం 8.30 గంటలకు వన్ జనపథ్‌కు చేరుకుంటారు. ఆ రాత్రి అక్కడే ఆయన బస చేయనున్నారు. 19వ తేదీ సాయంత్రం 6.40 గంటలకు ఢిల్లీ నుండి తిరిగి విజయవాడకు సీఎం చంద్రబాబు పయనం కానున్నారు. 18వ తేదీ రాత్రి.. కేంద్రంలోని పలువురు కీలక నేతలతోపాటు.. ఉన్నత స్థాయి అధికారులను సీఎం చంద్రబాబు కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ మరునాడు సాయంత్రం వరకు సీఎం చంద్రబాబు ఢిల్లీలోనే ఉండనున్నారు. పార్లమెంట్ హౌస్‌లో పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశం కానున్నట్లు సమాచారం. ఏపీకి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్రానికి అవసరమైన కేంద్ర నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులతోపాటు ఆమోదం తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 18వ తేదీ రాత్రి కేంద్రంలోని పలువురు అత్యున్నత స్థాయి నేతలతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారని తెలుస్తోంది. మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు సీఎం చంద్రబాబు నాయుడు న్యూఢిల్లీ చేరుకోనున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకొంది.

# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు



మొదటి పేజీ తరువాయి

రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# పర్సనల్ రైట్స్ కాపాడండి

### ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన పవన్ కళ్యాణ్

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పర్సనల్ రైట్స్ కాపాడుకోవడానికి న్యాయస్థానంలో పవన్ తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపింది హైకోర్టు. ఈ సందర్భంగా సోషల్ మీడియా సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హక్కులను ఉల్లంఘించే విధంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో ప్రచారం జరుగుతోందని పిటిషన్‌లో పేర్కొనడంతో, ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. వ్యక్తిత్వ హక్కులను కాపాడటం అత్యంత అవసరం, హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన సోషల్ మీడియా అకౌంట్లపై వారం రోజుల్లో చర్యలు తీసుకోవాలని ఆయా కంపెనీలకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలాగే, పవన్ తరపు న్యాయవాది రెండు రోజుల్లోగా ఈ ఉల్లంఘనలకు సంబంధించిన వివరాలు, లింక్‌లు, స్క్రీన్‌షాట్లు తదితర సమాచారాన్ని సోషల్ మీడియా సంస్థలకు అందజేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వివరాలు అందిన వెంటనే ఆ కంపెనీలు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 22కి వాయిదా వేసింది

# దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్

### అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ

### మద్యం బాటిళ్లు, హుక్కాలు స్వాధీనం

**హైదరాబాద్ :** దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్ తగిలింది. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ ద పెండెంట్ ఫామ్‌హౌస్‌లో ఆయన పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరైనట్లు సమాచారం. ఈ క్రమంలో బర్త్ డే పార్టీని రాజేంద్రనగర్ ఎస్‌ఓటీ పోలీసులు నిలిపివేశారు. జన్మదిన వేడుక జరుపుకోవడానికి పోలీసుల నుంచి దువ్వాడ మాధురి శ్రీనివాస్ ఎలాంటి పర్మిషన్ తీసుకోకపోవడంతోనే భగ్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పార్టీలో అక్రమ మద్యాన్ని కూడా పోలీసులు పట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ బర్త్ డే పార్టీలో 10 స్కాచ్ బాటిళ్లు, ఐదు హుక్క బాటిళ్లను ఎస్‌ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దువ్వాడ మాధురి శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

## సర్పంచ్ గా గెలిచిన 95 ఏండ్ల గుంటకండ్ల రామచంద్రా రెడ్డిని బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ అభినందించారు.



తుంగతుర్తి నియోజకవర్గం,నాగారం గ్రామ పంచాయతీ నుంచి 95 సంవత్సరాల వయసులో, పూర్తి ఆరోగ్యంగా ఉన్న గుంటకండ్ల రామచంద్రారెడ్డి ఎన్నికల బరిలో నిలిచారు. హెూరాహెూరీ పోరులో ప్రత్యర్థి మీద విజయం సాధించారు.కాగా , ఈ విషయం (( రామచంద్రా రెడ్డి కుమారుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ( మాజీ మంత్రి) ద్వారా)) తన దృష్టికి వచ్చిన సందర్భంలో టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారు కొంత ఆశ్చర్యానికి లోనయ్యారు. 100 ఏళ్లకు దగ్గరగా ఉన్న ఒక పెద్ద మనిషి నేటి యువతతో పోటీపడుతూ ప్రజాసేవకు ముందుకు రావడం, ఎన్నికల బరిలో నిలవడం, ప్రజల ఆదరణ పొందుతూ గెలవడం, అనేది ప్రజాస్వామ్య ఎన్నికల విధానంలో చాలా అరుదైన విషయం అని కేసీఆర్ గారు భావించారు. సంతోషం వ్యక్తం చేస్తూ,ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.రామచంద్ర రెడ్డిని అభిమానంతో గెలిపించిన నాగారం గ్రామ ప్రజలను, మద్దతుగా నిలిచిన బి ఆర్ ఎస్ గ్రామ కార్యకర్తలను, నాయకులను అధినేత కేసీఆర్ అభినందించారు.రామచంద్రారెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో, నాగారం గ్రామ ప్రజలకు సుపరిపాలన అందించాలని కేసీఆర్ గారు అభిలషించారు.

## రెండవ విడత లో మూడవ ర్యాండమైజేషన్

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి
- సమక్షం లో పూర్తి



**కామారెడ్డి డిసెంబర్12( సమయం న్యూస్) :** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా మూడవ ర్యాండమైజేషన్ కలెక్టరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సమక్షం లో నిర్వహించారు .ఈ సందర్భంగారెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఎల్లారెడ్డి నియోజక వర్గం లోని నాలుగు మండలాలు లింగం పేట, నాగిరెడ్డి పేట, గాంధారి, ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజక వర్గంలోని మహ్మద్ నగర్, నిజాంసాగర్, పిట్లం 3 మండలాలుమొత్తం 7 మండలాల్లో పోలింగ్ సిబ్బంది య్యొక్క మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జనరల్ అబ్సర్వర్ సమక్షం లో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్ ,రఘునందన్ శివకుమార్ , జిల్లా పంచాయతీ అధికారి ,కంప్యూటర్ ఆపరేటర్లు,తదితరులుపాల్గొన్నారు.

## కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలి.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, డిసెంబర్-12( సమయం న్యూస్).:** అభివృద్ధి పనులకు ఆటంకంగా కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ పట్టణంలోని పురపాలక కార్యాలయం, బాలికల ఎస్సీ హాస్టల్, ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో ఆర్%%బీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ఎంపిడిఓ కార్యాలయ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి వరకు విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు డిసెంబర్ 16 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి వద్ద అవసరమైన డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ పాత భవనాలను వెంటనే తొలగించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్, ఆర్%%బీ డి.ఈ. రవికిరణ్ ,ఏఈ గుణశేఖర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏ ఈ కిషోర్, మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఆలీమొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

**నిజామాబాద్, డిసెంబర్ 12 ( సమయం న్యూస్).** మొక్కజొన్న విక్రయాలు జరిపిన రైతుల బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం తొలి విడత డబ్బులు జమ చేసిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మొక్కజొన్న రైతులకు తొలి విడతగా రూ. 10.00 కోట్ల నిధులు విడుదల అయ్యాయని అన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా జిల్లాలో 33 కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి 2,63,016 క్వింటాళ్ళ మొక్కజొన్న సేకరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. క్వింటాలుకు మద్దతు ధర రూ. 2400 చొప్పున ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తోందని తెలిపారు. మిగతా మొక్కజొన్న నిల్వలకు సంబంధించి కూడా వెంటవెంటనే ప్రభుత్వం రైతుల ఖాతాలలో బిల్లులు జమ చేయనుందని కలెక్టర్ సూచించారు.

## పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- పీ.ఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్, డిసెంబర్ 12( సమయం న్యూస్)** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 17న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ముప్కాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ విధులపై మాస్టర్ ట్రైనర్ చే అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులు సందర్శించిన సందర్భంగా కలెక్టర్ పీ.ఓలకు కీలక సూచనలు చేశారు. హ్యాండ్ బుక్ లో పొందుపర్చిన అంశాలను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధులపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలు పూర్తి చేయాలని సూచించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలని అన్నారు. పి.ఓలు చేపట్టాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి క్లుప్తంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించాలని సూచించారు. సమయ పాలన పక్కాగా పాటించాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ మెటీరియల్ తీసుకునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించుకోవాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద బి.ఎల్.ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు స్లిప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 18 రకాల ఐడి కార్డులలో ఏదైనా ఒక దానిని ఓటరు తీసుకురావచ్చని తెలిపారు. ఈ విషయమై విస్తృత స్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆర్.ఓ కు మినహా మిగతా ఎవరికి కూడా పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అంధులు ఓటు వేసే సందర్భంగా పీఓ, ఓపీఓలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటింగ్ కంపార్ట్మెంట్ లోనికి వెళ్ల కూడదని, సహాయకులుగా వచ్చిన వారికి కుడి చేతి మధ్య వేలుకు సిరా చుక్క వేయాలన్నారు. రిపోలింగ్ కు ఆస్కారం లేకుండా, ప్రశాంత వాతావరణంలో సజావుగా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తయ్యేలా జాగ్రత్తగా ఎన్నికలు జరపాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ తరగతులలో ఆర్.ఓ లు, స్థానిక అధికారులు, పీ.ఓలు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాలలో ఎవ్వరికీ ఫోన్ అనుమతి లేదు.

- జిల్లా కలెక్టర్ .




**సిద్దిపేట డిసెంబర్12( సమయం న్యూస్).:** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో గ్రామపంచాయతీ ఎలక్షన్ సంబంధించి ఆర్డీఓ, ఎంపిడిఓ, ఎంపీఓ, తహసీల్దార్లు ఇతర అధికారులు తో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే. హైమావతి జూమ్ సమావేశం నిర్వహించి అధికారులకు ఎలక్షన్ ప్రక్రియ గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో రెండవ విడత 10 మండలాల్లో 182 గ్రామపంచాయతీలకు 1644 వార్డులకు ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. ఏకగ్రీవం అయిన గ్రామాలు, మరియు వార్డుల మినహాయిస్తూ మిగిలిన పోలింగ్ స్టేషన్ లలో ఏర్పాట్లు చెయ్యాలని తెలిపారు. రేపు ఆయా మండలాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అన్ని ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ఇతర మెటీరియల్ పంపిణీకి సౌకర్యంగా ఏర్పాట్లు చెయ్యాలి. ఆయా మండలాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను విసిట్ చెయ్యాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.అర్ఓ, పిఓ, ఓపిఓ, పోలీస్ మరియు ఇతర సిబ్బంది అందరికీ లంచ్ ఏర్పాట్లు ఎక్కువ కౌంటర్ లు పెట్టుకుని ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపిడిఓ, తహసిల్దార్ లను ఆదేశించారు. సరిపడిన బస్సులు, పోలింగ్ సిబ్బంది, మెటీరియల్ పంపిణీ చేసుకుని ఆయా జోనల్ ఆఫీసర్ లు కేటాయించిన రూట్లో లంచ్ తర్వాత పోలింగ్ స్టేషన్ లకు వెళ్లేందుకు సిద్ధం కావాలని తెలిపారు.సాయంత్రం వెళ్లగానే పోలింగ్ స్టేషన్ లలో సిబ్బంది ఫర్నిచర్, బ్యాలెట్ బాక్స్, అన్ని సెట్ చేసుకోవాలి. పంచాయతీ సెక్రటరీ పోలింగ్ సిబ్బంది టిఫిన్, లంచ్, అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. 14 వ తేదీన ఉదయం మాక్ పోల్ మొదలుకొని ఉదయం 7 గంట లకు ఓటింగ్ మొదలవ్వాలి మధ్యాహ్నం 1 వరకు ఓటర్లు ప్రశాంత వాతావరణం ఓటు హక్కు వినియోగిం చుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం 1 వరకు ఓటర్లు లైన్ లో ఉంటే వారికి టోకెన్ అందించి వారికి మాత్రమే ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అనుమతించాలని తెలిపారు. 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని పోలింగ్ స్టేషన్, కౌంటింగ్ కేంద్రంలలో ఎవ్వరికి ఫోన్ అనుమతి లేదని తెలిపారు.గ్రామాల్లో బిఎల్ఓ లు 100 శాతం ఓటర్ స్లిప్స్ పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, జడ్పీ సీఈవో రమేష్, డిపిఓ రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా మొదటి విడత ఎన్నిక

- రెండవ, మూడవ విడత ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా మొదటి విడత పోలింగ్
- విద్యాశాఖ నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న ఉపాధ్యాయులకు
- జిల్లా పంచాయతీ శాఖ తరపున
- ప్రత్యేక ధన్యవాదాలు కలెక్టర్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ డిసెంబర్12( సమయం న్యూస్) :** టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా మొదటి విడత ఎన్నికలు సజావుగా ముగిసిందని...ఈ నెల 14,17 వ తేదీన జరిగే రెండు, మూడవ విడత ఎన్నికలను కూడా అదే రీతిలో జరిగేలా పని చేయాలనీ... జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారురెండవ, మూడవ విడత ఎన్నికల నిర్వహణ మీద ఎంపీడీవో, తహసీల్దార్, , ఇతర పోలింగ్ అధికారులతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో పనిచేశారని, మొదటి విడత పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించిన అన్ని శాఖల సిబ్బందికి ముఖ్యంగా విద్యాశాఖ నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న టీచర్లకు జిల్లా పంచాయతీ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో రెండవ, మూడవ విడత పోలింగ్ ముందు రోజుడిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సరిగ్గా నిర్వహించాలని..చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని, ఓటింగ్ కి సంబందించి ఇచ్చే నివేదిక లన్ని పూర్తి సమాచారం తో ఉండాలన్నారుఈ అంశం మీద అక్కడ ఉండే పోలింగ్ అధికారులు ఓటర్లకు తెలియజేయాలన్నారుపోలింగ్ అయిపోగానే...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు..కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్తగా జరగాలని.. వేగవం తం గా జరిగేందుకు అవసరమగు సిబ్బంది ని నియమించుకోవాలన్నారుఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే అయిపోవాలన్నారుతహసీల్దార్,ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు

## అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికలను భాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ సూచించారు.



**సూర్యాపేట డిసెంబర్12( సమయం న్యూస్) :** 2 వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది కి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సాధారణ పరిశీలకులు రవి నాయక్ నిర్వహించారు.

కలెక్టరెట్ లోని విసి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు శుక్రవారం ర్యాండమైజేషన్ జరిపించారు. రెండవ విడత ఎన్నికలు జరిగే పెనపహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, అనంతగిరి, చిలుకూరు మండలాల్లో లోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందికి పోలింగ్ విధులను కేటాయించారు.

జిల్లాలో రెండవ విడత లో మొత్తం 181 గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లకు, 1628 వార్డ్ సభ్యులకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 23 సర్పంచ్ లు, 166 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడంతో మిగిలిన 158 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1462 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ సిబ్బంది కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు 1901 ఓ.పీ.ఓలు 2429 పోలింగ్ కోసం ర్యాండమైజేషన్ జరిపారుఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జడ్పీ సి ఈ ఓ వి వి అప్పారావు,డీపీఓ యాదగిరి, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జల సంరక్షణ,నీటి పునరుద్ధరణ, నీటి వనరులపరిరక్షణ,వినూత్న పద్ధతులను అమలు చేసినందుకు.

- డిస్ట్రిక్ట్ గ్రౌండ్ వాటర్ అసెస్మెంట్ రిపోర్ట్ లో.. జిల్లా లో భూగర్భ జలాలు పెరిగినట్లు గుర్తింపు
- జిల్లా కలెక్టర్ కి...జల్ ప్రహరీ సమ్మాన్ పురస్కారం
- రెండు తెలుగు రాష్ట్రాల నుండి జనగాం జిల్లా కలెక్టర్ కె దక్కిన పురస్కారం
- భాగస్వామ్యం అయిన అధికారులకు కలెక్టర్ అభినందనలు




**జనగాం డిసెంబర్12( సమయం న్యూస్). :** ఒక మంచి పనిని ప్రారంభం చేస్తే... దాని తాలుకు ప్రయోజనం భవిష్యత్ తరాలకు అందుతుంది అని ఎన్నో కార్యక్రమాల ద్వారా అందరరం చూసే ఉంటాం..ప్రయోజనం ఒక్కటే కాదు... అవార్డు లు, పురస్కారాలు కూడా అదే స్థాయి లో ఉంటాయి అని మళ్ళీ మళ్ళీ నిరూపణ అయ్యింది

వివరాలకు వెళ్తే...భూ గర్భ జల సంరక్షణ,

పర్యావరణ పరిరక్షణలో కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు ఇచ్చే జల్ ప్రహరీ సమ్మాన్ ప్రతిష్టాత్మక పురస్కారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కి దక్కింది

రెండు తెలుగు రాష్ట్రాలలో.. కేవలం జనగాం జిల్లా కలెక్టర్ కి దక్కడం తో వివిధ శాఖల అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు జల్ శక్తి మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ వంటి సంస్థలు నిర్వహించే ఈ కార్యక్రమం లో భాగం గా...నీటి సంరక్షణ, పునరుద్ధరణ, నీటి వనరుల పరిరక్షణ,నీటి సంరక్షణ ప్రాజెక్టులు, వినూత్న పద్ధతులను పాటిస్తూ... అంకితభావంతో పనిచేసే వారిని గుర్తించి, ప్రోత్సహిస్తారుఇందులో భాగం గా నిన్న న్యూ ఢిల్లీ లోని మహారాష్ట్ర సదన్ లో జరిగిన 6 వ జల్ ప్రహరీ సమ్మాన్ కార్యక్రమం లో జల శక్తి కేంద్ర మంత్రి పాటిల్ చేతుల మీదుగా...ఈ ఏడాది 22 మంది పురుషులు, 11 మంది మహిళలకు పురస్కార ప్రధానం జరిగింది జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కూడా ఈ పురస్కార కార్యక్రమానికి హాజరు కావలిసి ఉన్నప్పటికీ.... జిల్లా లో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కోడ్ అమలు అవుతున్న నేపథ్యంలో.. కలెక్టర్ పురస్కారం అందుకునేందుకు వెళ్లలేకపోయారుభూ గర్భ జలాలు తక్కువ ఉండే జనగాం జిల్లా లో....2024-2025 ఆర్థిక సంవత్సరం గాను నీటి సంరక్షణలో పనులలో భాగంగా... గ్రామీణ అభివృద్ధి , పంచాయతీ శాఖ , అగ్రికల్చర్, ఫారెస్ట్, ఇరిగేషన్, ఉద్యనవన, తదితర శాఖ లను సమన్వయ పరిచి చెక్ డ్యామ్ లు , చిన్న కుంటలు, గుట్టల ప్రాంతాలలో తవ్వే ఖాన్ టూర్ కందకాలు, ప్రభుత్వ భవనాల నుండి పడ్డ వర్షపు నీటిని సంరక్షణ చేసేందుకు పనులు , ద్వారా ప్రతీ ఇంటికి ఒక సోక్ పిట్ లు, వాటర్ షెడ్ కార్యక్రమ ద్వారా గల్లీ ప్లగ్గింగ్ ( విడి రాళ్ళ కట్టలు ) , ఫామ్ పాండ్లు, ఉద్యనావన శాఖ ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు వివిధ శాఖల అ,ధికారుల భాగస్వామ్యం తో... వన మహోత్సవం లో భాగం గా ప్రతీ జీపీ లో 283 నర్సరీల ఏర్పాటు చేసి... ప్రతీ సంవత్సరం 25 లక్షల మొక్కలను నాటే లక్ష్యం తో ముందుకు వెళ్తున్నామని...సుమారుగా.. 2024-2025 ఆర్థిక సంవత్సరం కి గాను ఒక లక్ష పై చిలుకు నీటి సంరక్షణ పనులను పూర్తి చేయడం జరిగినట్లు,2025-2026 ఆర్థిక సంవత్సరం కి గాను మన జిల్లా మన నీరు లో భాగం గా... 2 లక్షలకు పైగా భూగర్భ జల సంరక్షణకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామని జల్ శక్తి శాఖ వారికి నివేదిక ను అందించి కలెక్టర్ వివరించారు డిస్ట్రిక్ట్ గ్రౌండ్ వాటర్ అసెస్మెంట్ రిపోర్ట్ ఆధారం గా జిల్లా లో భూగర్భ జలాలు పెరిగినట్లు కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ గుర్తించడం కూడా ఈ పురస్కారానికి దోహద పడింది

# ఆరోగ్యం అనేది మనందరి ప్రాథమిక హక్కు

- “ఆరోగ్యమే మహాభాగ్యం” అనే నినాదంతో ముందుకు సాగాలి!
- ఆరోగ్యవంతమైన సమాజమే- అభివృద్ధి చెందిన సమాజం-సీనియర్ సివిల్ జడ్జి
- పథకాల మీద అవగహన కలిపించారు జూనియర్ సివిల్ జడ్జి



**నారాయణపేట, డిసెంబర్,12(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ. ఆరోగ్యం అనేది అందరి ప్రాథమిక హక్కు, పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందాలి, దీనినే “అందరికీ ఆరోగ్యం” (యూనివర్సల్ హెల్త్ కవరేజ్) అంటారు, ప్రతి సంత్సరం డిసెంబర్ 12న యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే ని ఈ రోజు జరుపుకుంటాం. ఈ రోజు మన లక్ష్యం ఒక్కటే: ఆర్థిక ఇబ్బందులు లేకుండా అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలి, “నా ఆరోగ్యం – నా హక్కు” అనే నినాదంతో ముందుకు సాగుదాం. అందరికీ సంపూర్ణ ఆరోగ్యం, సురక్షితమైన భవిష్యత్తు అందించేందుకు మన వంతు కృషి చేద్దాం. భారతదేశంలో ఆరోగ్య బీమా, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రైవేట్ రంగాన్ని కలుపుకొని పోవడం ద్వారా అందరికీ ఆరోగ్యం అందించవచ్చు. సుశిక్షితులైన వైద్య సిబ్బంది, మందులు, సౌకర్యాలు అందుబాటులో ఉంచి, ప్రజలపై ఆర్థిక భారం తగ్గించలి. టీబీ, డెంగ్యూ వంటి వ్యాధులు ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారిని ఎక్కువగా బాధిస్తాయి. ఈ వ్యాధుల నివారణకు, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి. అనారోగ్యం వచ్చినప్పుడు, వైద్య ఖర్చుల భారం వల్ల ఏ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకూడదు. గవర్నమెంట్ నుంచి వచ్చే స్కీమ్స్ గురించి వివరించారు. అందరికీ ఉచిత లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడం మన లక్ష్యం.ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉంటేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.సుశిక్షితులైన వైద్య సిబ్బందిని, అత్యాధునిక వైద్య సదుపాయాలను అన్ని వేళలా అందుబాటులో ఉంచాలి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం ఉండకూడదు. మన ఆరోగ్యం మన చేతుల్లో కూడా ఉంది. పరిశుభ్రత, మంచి అలవాట్లు పాటించడం ద్వారా వ్యాధులను నివారించుకోవచ్చు. ప్రజారోగ్య వ్యవస్థ పటిష్ఠంగా ఉంటే, మిగతా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు . సాధారణ చికిత్సలతో పాటు అత్యవసర సేవలనూ పటిష్ఠపరచే దిశగా వైద్య వ్యవస్థలను అభివృద్ధి చేసుకుంటేనే అందరికీ ఆరోగ్య భద్రత కల్పించలి. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందలి, అందరం కలిసి ఆరోగ్యకరమైన, సంపన్నమైన భారతదేశాన్ని నిర్మిద్దాం. 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందావోచ్చు.



లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (%జూశీఎంశీ%) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కే.సురేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ , కే.లక్ష్మిపతి గౌడ్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మరియు విజయ్ కుమార్ (ఎం.పీ.హెచ్.ఈ.ఓ), అశోక్ కుమార్ (ఎం.పీ.హెచ్.ఈ.ఓ), వి.కుర్మన్న ( రురల్ హెడ్ కానిస్టేబుల్), డాక్టర్.ఎస్.బాలాజీ రావు (ఆర్.ఎం.ఓ) పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మొదటి విడత ఎన్నిక

- రెండవ, మూడవ విడత ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- టీమ్ వర్క్ తో ఎన్నికలు సజావుగా...
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం డిసెంబర్12( సమయం న్యూస్):** వివిధ శాఖల అధికారులటీమ్ వర్క్ తోమొదటి విడత ఎన్నికల ను సజావుగా ముగిసిందని......ఈ నెల 14,17 వ తేదీన జరిగే రెండు, మూడవ విడత ఎన్నికలను కూడా అదే రీతిలో జరిగేలా పని చేయాలనీ... జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారురెండవ, మూడవ విడత ఎన్నికల నిర్వహణ మీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ,తహసీల్దార్, ఎంపీడీఓ, ఇతర పోలింగ్ అధికారులతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రెండవ, మూడవ విడతపోలింగ్ ముందు రోజుడిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సరిగ్గా నిర్వహించాలని..చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని, ఓటింగ్ కి సంబందించి ఇచ్చే నివేదిక లన్ని పూర్తి సమాచారం తో ఉండాలన్నారు వార్డ్, సర్పంచ్ ఎన్నిక కు సంబందించిన బ్యాలట్ పేపర్ రెండిటిని ఓటర్లు బ్యాలట్ బాక్స్ లో వేయాలని.... అలాగే రెండింటి మీద స్వస్తిక్ గుర్తును ఇంక్ తో పూర్తి గా అంటించి ఓటర్లు పెట్టాలన్నారు

ఈ అంశం మీద అక్కడ ఉండే పోలింగ్ అధికారులు ఓటర్ల కు తెలియజేయాలన్నారుపోలింగ్ అయిపోగానే.. .రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు..కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని..వేగవంతం గా జరిగేందుకు అవసరమగు సిబ్బంది ని నియమించుకోవాలన్నారుఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే అయిపోవాలన్నారు

తహసీల్దార్,ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు.

- జిల్లా కలెక్టర్.



**మహబూబాబాద్ డిసెంబర్ 12( సమయం న్యూస్).:** ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని ఇప్పటి వరకు సహకార ( 172) ఐకెపి (74) గిరిజన కార్పొరేషన్ (13) మెప్మా (1) మొత్తం (260) కేంద్రాల ద్వారా 93 వేల 67 టన్నుల ధాన్యం కొనుగోలను చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, అందుకు సంబంధించి రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వం నుండి (డబ్బులు) పేమెంట్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ వెంట వెంటనే వారి వారి ఖాతాలలో డబ్బులు జమ కావడం జరుగుతుందన్నారు, కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేస్తూ ఉన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, జిల్లా కేంద్రం నుండి నిత్యం ఉదయం సాయంత్రం పర్యవేక్షణ ద్వారా సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, మెప్మా, స్థానిక తహసీల్దారులు, వ్యవసాయ పౌరసరఫరాల శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షణ ద్వారా ధాన్యం కొనుగోళ్లలో ఇలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతున్నారు,

## రాయపోల్ మండలంలోని సర్పంచ్ ఫలితాలు.

1అనాజిపూంసోమ నిర్మలఇస్తారి(బీఆర్ఎస్) ఉపసర్పంచ్ వేణు గౌడ్
2మంతూరుఅహ్మద్ పర్వేజ్(బీఆర్ఎస్),ఉప సర్పంచ్ బందారం సంతోష
3వడ్డేపల్లిరేణుక రాజా గౌడ్ (స్వతంత్ర),ఉప సర్పంచ్ సాకలి స్వామి
4.రామారం ఉసిగారి స్వామి(కాంగ్రెస్),ఉపసర్పంచ్ పద్మ నర్సింలు
5.బేగంపేటమద్ద గీత ప్రవీణ్(బీఆర్ఎస్),ఉపసర్పంచ్ మంకిడి స్వామి
6.ఎల్కల్ పిట్ల వెంకటయ్య( బీఆర్ఎస్),ఉపసర్పంచ్ కుమ్మరి శంకరవ్వ
7.సయ్యద్ నగర్ రుబీనా అఫ్సర్(స్వతంత్ర),ఉప సర్పంచ్ పఠాన్ కమాల్
8గొల్లపల్లితూర్పు లక్ష్మిరవి(కాంగ్రెస్),ఉపసర్పంచ్ చిన్నొల్ల భూపాల్
9.రాయపోల్ (మండల కేంద్రం)మాసంపల్లి రాజు (బీఆర్ఎస్),హన్మంతు రాజు
10.టెంకంపేట వాసుదేవ్(బిఆర్ఎస్),దర్శనం బాబు
11.తిమ్మక్కపల్లి సత్తు అశోక్(కాంగ్రెస్),ఉపసర్పంచ్ పెండింగ్ రెడ్డి(కాంగ్రెస్),ఉపసర్పంచ్
12వీరారెడ్డిపల్లిరొయ్యల సుగుణ(బిఆర్ఎస్),ఉపసర్పంచ్ ఒగ్గు విష్ణువర్ధన్
13అంకిరెడ్డిపల్లి సిద్ధం శశికాంత్(కాంగ్రెస్),ఉపసర్పంచ్ బొమ్మ మల్లేశం
14.లింగారెడ్డిపల్లి కొత్తపల్లి స్వామి(స్వతంత్ర),ఉపసర్పంచ్ శ్రీనివాస్ గుప్త
15.చిన్న మాసంపల్లిరేకుల నరసింహారెడ్డి(బీఆర్ఎస్),ఉపసర్పంచ్ సొక్కం భారతమ్మ
16రా%సాగర్ నరేష్ గౌడ్ (స్వతంత్ర),ఉపసర్పంచ్ సాయొల్ల పోచయ్య
17.ముంగిసపల్లి ఆసియా బేగం ఇక్బాల్(కాంగ్రెస్),ఉపసర్పంచ్ కొన్ని%శీ%టి రాజు
18.అరేపల్లి దివ్యకృష్ణ(బిజేపి) ఏకగ్రీవం ,ఉపసర్పంచ్ ఒగ్గు వీరేశం
19కొత్తపల్లి ఎక్కాల శ్యామల మల్లేశం(బిజెపి) ఏకగ్రీవం ఉపసర్పంచ్ కాళ్ళ స్వామి లు ఎన్నికయ్యారు.

## దౌల్తాబాద్ మండలంలోని గ్రామాలు - సర్పంచులు.

1. దౌల్తాబాద్ ముచ్చమరి అనురాధ,ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ
2. గొడుగుపల్లిమద్దెల వనజ,ఉపసర్పంచ్ దుర్గని దీపిక
3. తిరుమలాపూర్ బండారు లాలు,ఉపసర్పంచ్ గడ్డం నాగరాజు
4. గువ్వలేగిఅల్లి శేఖర్ రెడ్డి,ఉపసర్పంచ్ జంగపల్లి నర్సింలు
5. కోనాపూర్ అందే రుక్మిణి,ఉపసర్పంచ్ పంచమి రాజు
6. మమ్ము షాపూర్ ముత్యాలు,ఉపసర్పంచ్ కావేటి బాబు
7. దీపాయంపల్లి గజ్వేల్ దుర్గేష్,ఉపసర్పంచ్ మస్కూరి శ్రీశైలం
8. గోవిందాపూర్దాస్,ఉపసర్పంచ్ పోతుగంటి రాజు
9. మల్లేశంపల్లిజక్క యశోద,ఉపసర్పంచ్ కుండ గణేష్
10. ఉప్పరపల్లిజాగీరవ్వ,ఉపసర్పంచ్ రామగౌని నాగరాజు
11. పోసన్పల్లిఅబ్రమైన మల్లవ్వ,ఉపసర్పంచ్ అబ్రమైన పద్మ
12. ఇందుప్రియల్ వీరమ్మ స్వాతి,ఉపసర్పంచ్ వేంపల్లి కుమార్
13. ముబారస్పూర్ విజయ,ఉపసర్పంచ్ కావేటీ బాబు
14. అప్పాయిపల్లి యాదగిరి,ఉపసర్పంచ్ బర్లకాడి నర్సింలు
15. గాజులపల్లిపంజా స్వామి,ఉపసర్పంచ్ గొల్లపల్లి ప్రేమ్ కుమార్
16. హైమద్ నగర్ షేక్ అలీ,ఉపసర్పంచ్ శెఖ్ రోస్య
17. మాచినపల్లినాగరాజ్,ఉపసర్పంచ్ శేరిల్ల పెద్దోళ్ల కవిత
18. షేర్పల్లి బందారంపెరుమండ్ల నర్సింలు,ఉపసర్పంచ్ పురుమండ్ల రాములు
19. కోనాయిపల్లి శ్రీనివాస్,ఉపసర్పంచ్ బంధారం శ్యామవ్వ
20. లింగరాజుపల్లి ప్రకాష్,ఉపసర్పంచ్ పోతుల స్రవంతి
21. ముత్యంపేట సునీత,ఉపసర్పంచ్ తొడంగి కరుణాకర్
22. సూరంపల్లిగంగాధరి స్వప్న,ఉపసర్పంచ్ తాటి సాయి
23. దొమ్మాటదేవి గారి అంజయ్య,ఉపసర్పంచ్ అక్కమొల్ల రేవతి
24. లింగాయపల్లి తండాలక్కీనాయక్ (ఏకగ్రీవం),ఉపసర్పంచ్ లంబాడి చంద్య
25. చెట్ల నర్సంపల్లిదుబాసి లక్ష్మి (ఏకగ్రీవం),ఉపసర్పంచ్ దొడ్డి ఆంజనేయులు ఎన్నికయ్యారు.

## 14 వ తేదీన...పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు -నిశ్శబ్ద కాలం అమలు .

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



**వికారాబాద్, డిసెంబ ర్,12(సమ యం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో... ఈ నెల 14 వ తేదీన పోలింగ్ సం దర్భంగా... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు... పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు – నిశ్శబ్ద కా లం అమలు అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శ కాలకు అనుగుణంగా జిల్లాలో రెండవ విడత బంట్వరం,మోమిన్ పేట్, మార్పల్లి, వికారాబాద్, ధరూర్, కోట్ పల్లి, నవాబ్ పేట్ మండలా ల లో జరిగే ఎన్నికల సందర్భంగా... ఈ నెల 14 వ తేదీన పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో, పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం (అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 12 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి 14.12.2025 మధ్యాహ్నం 1:00 గంటల వరకు.... సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది తెలిపిన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించిన్నట్లు తెలిపారుఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు.సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా,సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు.ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 -% సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## జిల్లాలో రెండవ దశ ఎన్నికల కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు



- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS

**వికారాబాద్, డిసెంబర్,12(సమయం న్యూస్)** : వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండో విడత పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది .వికారాబాద్ సబ్ డివిజన్‌లోని వికారాబాద్, బంట్వారం, మోమిన్ పేట్, మర్పల్లి, ధరూర్, కోటపల్లి, నవాబ్ పేట్ మండలాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడింది అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,శుక్రవారం (12-12-2025) సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెంట్ పీరియడ్' ప్రారంభం అవుతుంది. కావున పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వాడకం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీలు నిర్వహించడం నిషేధించబడింది. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు నిషేధం. అభ్యర్థులు 200 మీటర్ల వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలి. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు.అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే 'షీట్' కూడా ప్రారంభించడం జరుగుతుంది.పోలింగ్ ముగిసిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిషేధించబడ్డాయి. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, అభ్యర్థులు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ తెలిపినారు.


## అండర్-11 నేషనల్స్‌లో తెలంగాణ కుర్ర ప్రతిభ

- సైనా శర్మ రన్నరప్, రేయాంశ్ బనాలా-అవ్యయ్ భీమవరపు జంటకు బ్రాంజ్ మెడల్




**హైదరాబాద్, క్రీడా ప్రతినిధి, డిసెంబర్ 12:**అండర్-11 నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ శటాకర్లు అద్భుత ప్రతిభ కనబరచారు. గర్ల్స్ సింగిల్స్ విభాగంలో ప్రతిభావంతురాలు సైనా శర్మ మెరిసి రన్నరప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ప్రారంభం నుంచి దూకుడు ఆటతో చెలరేగిన సైనా, ఫైనల్ మ్యాచ్‌లో బలమైన పోరాటం చేసినప్పటికీ స్వల్ప తేడాతో ఓటమి పాలైంది. టోర్నమెంట్ మొత్తం ఆమె ఆటతీరు ప్రేక్షకులు, నిర్వాహకులను ఆకట్టుకుంది. అదే టోర్నమెంట్‌లో బాయ్స్ డబుల్స్ 11 విభాగంలో తెలంగాణకు ప్రతిష్ట తీసుకొచ్చిన రేయాంశ్ బనాలా-%అవ్యయ్ భీమవరపు జంట సమర్థవంతమైన ప్రదర్శనతో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకుంది. కీలక సందర్భాల్లో ఇద్దరూ చూపిన సమన్వయం, చాకచక్యం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ ముగ్గురు ఆటగాళ్ల ప్రతిభను గర్వంగా పేర్కొంటూ భాస్కర్ బాబు బ్యాట్మెంటన్ అకాడమీ చీఫ్ కోచ్ లు భాస్కర్ బాబు, గోవర్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు. చిన్న వయస్సులోనే జాతీయ వేదికపై ఇంత పెద్ద విజయాలు సాధించడం ప్రోత్సాహకరమని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ%-%అంతర్జాతీయ పతకాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, అభిమానులు, క్రీడా వర్గాలు సైనా శర్మ, రేయాంశ్ బనాలా, అవ్యయ్ భీమవరపు విజయాలను హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వికారాబాద్ జిల్లా లో ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



**వికారాబాద్, డిసెంబర్,12(సమయం న్యూస్) :** శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ల తో కలిసి పరిశీలించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతి నిధులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెండో విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.
- జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో
- రెండవ విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి.



**నారాయణపేట, డిసెంబర్,12(సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రెండవ విడతలో ఎన్నికలు జరుగనున్న నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుంచి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 828 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు..జవహర్ నవోదయ విద్యాలయాలు.

- నేడు నవోదయ ప్రవేశ పరీక్ష.
- ఇలా చదివితే నవోదయలో సీటు మీదే
- తడబాటు వద్దు ...లక్ష్యమే ముద్దు
- అంటున్న ఇల్లూరి క్రాంతి కుమార్
- ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల హుస్నేన్ పూర్ కొడంగల్ మండలం



**కొడంగల్ మండలం, డిసెంబర్,12(సమయం న్యూస్)**

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మంచి అవకాశం.

విద్యాలయంలో ప్రవేశం కోసం వేలాది మంది విద్యార్థులు ఎంతో ఆసక్తి చూపుతారు. చిన్న వయసులోనే ప్రవేశపరీక్షలో పోటీపడి, విజేతలుగా నిలిచే అవకాశం.

సీటు రావడం అదృష్టంగా భావిస్తారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభవంతులైన విద్యార్థుల కోసం, ఆర్థిక,సామాజిక,గ్రామీణ ప్రతికూలతల కారణంగా, వేగవంతమైన అభ్యాసనానికి ప్రాప్యత లేని,ప్రతిభవంతులైన విద్యార్థుల లక్ష్యంగా నడుపుతున్న కేంద్రీయ పాఠశాల వ్యవస్థ జవహర్ నవోదయ విద్యాలయాలు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నది.ఒత్తిడి లేని చదువులు,ఆటపాటలతో,మానసిక ఉల్లాసానికి,విద్యా వికాసానికి కేంద్రంగా మారాయి.6వ తరగతిలో అడ్మిషన్ తీసుకున్నప్పటి నుండి కళాశాల(ఇంటర్మీడియట్ చివరి సంవత్సరంవరకు)పూర్తయ్యే వరకు విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నాయి.ఎందరో డాక్టర్లు, పోలీసు,సాంకేతిక నిపుణులు ఇతర ఉద్యోగాలు, ఇలా ఎందరినో అందించిన ఘన చరిత్ర జవహర్ నవోదయ విద్యాలయాలకు ఉంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను,వెలికి తీసి బంగారు భవిష్యత్తుకు మార్గం చూపిస్తున్నాయి. నవోదయకు ఎంపిక కావడం ఇలాఈ విద్యాలయాలలో 6వ తరగతి నుంచి ఎంపిక పరీక్షలు ఉంటాయి. ఏదైనా ప్రభుత్వ,ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో 5వ తరగతి చదువుకున్న విద్యార్థులు నుంచి ప్రతి సంవత్సరం ఆన్లైన్ లో దరఖాస్తులను ఆహ్వా నిస్తారు. ఒక్కొక్క విద్యాలయంలో 80 సీట్లలో గ్రామీణ విద్యార్థులకు 75% కాగా,మిగతా 25/. పట్టణ విద్యార్థు లకు అవకాశం కల్పిస్తారు. దేశంలోని ఇతర విద్యాసంస్థల కంటే,జవహర్ నవోదయ విద్యాలయాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది.విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేసే, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ఉంటుంది.

ప్రవేశ పరీక్ష మూడు విభాగాలు.

మేధాశక్తి( మెంటల్ ఎబిలిటీ) పరీక్ష 40 ప్రశ్నలు,50 మార్కులు,60 నిమిషాలు.గణితం 20 ప్రశ్నలు,25 మార్కులు, 30 నిమిషాలు. భాషా నైపుణ్యానికి సంబంధించి 20 ప్రశ్నలు,25 మార్కులు,30 నిమిషాలు.

ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ రూపంలో ఉంటాయి.మొత్తం 2 గంటల వ్యవధిలో 100 మార్కులకు మూడు విభాగాల్లో పరీక్ష నిర్వహిస్తారు.సమాధానాలు ఐసీఆర్ (ఇంటలిజెన్స్ క్యారెక్టర్ రికగ్నిషన్),ఓసీఆర్ (ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్) షీట్లలో అంకెల రూపంలో గుర్తించాలి.నెగిటివ్ మార్కులు ఉండవు.మూడు విభాగాల్లో పరీక్ష ప్రవేశ పరీక్ష విరామం లేకుండా రెండుగంటలు కొనసాగుతుంది. వంద మార్కులకు 80 ప్రశ్నలతో ప్రశ్నపత్రం ఉంటుంది.మూడు విభాగాలలో ఈ ప్రశ్నలు ఉంటాయి. ప్రతి విభాగంలో ఐచ్ఛిక ప్రశ్నలు ఉంటాయి.ఒక్కో ప్రశ్నకు 1.25 మార్కు ఉంటుంది.రీజనింగ్ మేధాశక్తిలో 50మార్కులకు 40ప్రశ్నలు,గణితంలో 25 మార్కులకు 20 ప్రశ్నలు ,తెలుగు లేదా ఆంగ్ల భాషలో నాలుగు పాసేజ్‌లు ఉంటాయి.ఒక్కో పాఠ్యాంశానికి ఐదు ప్రశ్నలు చొప్పన ఉంటాయి.వీటికి 25 మార్కులు ఉంటాయి. మేధాశక్తికి అధిక మార్కులు. మేధాశక్తి విభాగంలో 50 మార్కులు ఉంటాయి.బొమ్మలతో కూడిన ప్రశ్నలు ఉంటాయి.ప్రశ్న కింద నాలుగు సమాధానాలు బొమ్మల రూపంలో ఉంటాయి.ఈప్రక్రియలో సులభంగా మార్కులు పొందడానికి విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా సమయ-స్ఫూర్తితో ఆలోచించాల్సి ఉంటుంది.పాత ప్రశ్నపత్రాలను పరిశీలించడం ద్వారా ఇందులో సులువుగా 45 మార్కులు వరకు పొందే అవకాశం ఉంది.

గణితమే కీలకం. గణిత విభాగంలో 20 ప్రశ్నలు ఉంటాయి.ఒక్కో ప్రశ్నకు 1.25 మార్కు వంతున,20 ప్రశ్నలకు 25 మార్కులు ఉంటాయి.గణితంలో ఐదోతరగతి వరకు గల అన్ని చాప్టర్లలో ఒకటి లేదా రెండు ప్రశ్నలు అడుగుతారు.గణిత%శీ%లో అధిక మార్కులు సంపాదించ గలిగే విద్యార్థులు దాదాపుగా నవోదయలో సీటు పొందే అవకాశం ఉంది.

పఠనాసక్తి అంచనా. భాష పఠనాశక్తిని అంచనా వేసేందుకు భాషా పరీక్ష నిర్వహించనున్నారు.ఈ ప్రశ్నలు 25 మార్కులకు ఉంటాయి.ఈ విభాగంలో ఐదు పాఠ్యాంశాలు ఇస్తారు.ఒక్కో పాఠ్యాంశంలో ఐదు ప్రశ్నలు వంతున నాలుగు పాఠ్యాంశాలలో 25 మార్కులు ఉంటాయి.పాఠ్యాంశాలు ఆధారంగా ఇచ్చే ప్రశ్నలకు సమాధానాలు అన్ని ఒకేలా ఉంటాయి.నిశితంగా గమనిస్తే సమాధానం కచ్చితంగా గుర్తించవచ్చు.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు. పరీక్షలు రాసే వారందరూ చిన్నారులే కావడంతో,ఓసీఆర్ షీట్లలో సమాధానాలు గుర్తించాల్సి ఉండటంతో తడబాటు ఉంటుంది. తడబాటు తొలగించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. సమాధానాలు గుర్తించడానికి నీలి, నలుపు బాల్‌పెన్ను మాత్రమే వినియోగించాలి.రఫ్ వర్క్ చేయాల్సి వస్తే బుక్‌లెట్‌లో 16వ పేజీని వినియోగించుకోవాలి.వేరే పేజీలను వినియోగించవద్దు. ఒక్కసారి సమాధానం రాసిన తర్వాత మార్చడం,కొట్టివేయడం, దిద్దడం చేయకూడదు.ఒక ప్రశ్నకు సుమారు నిమిషం పడుతుంది.అందువల్ల అంతకంటే ఎక్కువ సమయం తీసుకోకూడదు.దాన్ని వదిలి,మరో ప్రశ్నకు జవాబు రాసే ప్రయత్నం చేయాలి.దీనివల్ల సమయం ఆదా అవుతుంది. నెగిటివ్ మార్కులు ఉండవు కాబట్టి,వదిలేసిన ప్రశ్నలుంటే అప్పుడు వాటిని ఆలోచించాలి.బుక్‌లెట్‌లోని మూడు విభాగాల్లో అభ్యర్థులు ఉత్తీర్ణులు కావాల్సిందే. అందువల్ల అవసరానికి మించిన సమయం ఒక్కో విభాగంపై వృథా చేయరాదు. ప్రతి 30 నిమిషాలకు ఒకసారి గంట కొడతారు.అది గమనించి పరీక్ష రాయాలి.పరీక్షకు గంట ముందే ఆయా కేంద్రాలకు చేరుకోవాలి.పరీక్ష ప్రారంభమైన తరవాత ఒక్క నిమిషం ఆలస్యమైనా ప్రవేశ కేంద్రంలోనికి అనుమతించరు.ప్రవేశ పరీక్ష :-నేడు శనివారం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగును.

అభ్యర్థులకు సూచనలు. పరీక్షకు వెళ్లేటప్పుడు హాల్ టిక్కెట్, ప్యాడ్,నీలం,నలుపు రంగు పెన్నులు తీసుకువెళ్లాలి. ప్రశ్నపత్రంలో అన్ని పేజీలు ప్రింట్, క్రమసంఖ్య ,మీడియం సరిగా ఉన్నాయో లేవో చూసుకోవాలి ఫ పరీక్ష కేంద్రానికి గంట ముందుగా వెళ్లాలి.ఓఎంఆర్ షీట్‌లో విద్యార్థి వివరాలు ఉంటాయి.వాటిని సరిచూసుకోవాలి. ఇల్లూరి క్రాంతి కుమార్.ప్రధానోపాధ్యాయుడు,హుస్నేన్ పూర్,కొడంగల్ మండలం వికారాబాద్ జిల్లా

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రతి సంవత్సరం వాయిస్ 4 గర్ల్స్ నిర్వహించబడుతుంది ప్రిన్సిపల్ దేవసేన.

**నారాయణపేట, డిసెంబర్,12(సమయం న్యూస్) :** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రతి ప్రతి సంవత్సరం వయసు 4 గర్ల్స్ నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఇది 3 భాగాలుగా విభజించడం జరిగింది.

1. పరిచయ్
2. దిశ
3. సఖీపీర్

1. పరిచయ్ : ఇందులో విద్యార్థులు పదవ తరగతి తరువాత వాళ్ళ గోల్స్ సాధించడంలో దృష్టి పెడతారు.

2. దిశ : ఇందులో విద్యారులు విద్యా, భవిష్యతు ప్రణాలిక, అంగం మరియు లైంగికత, పోషణ, మానసిక ఆరోగ్యం వివిధ నైపుణ్యాలు నేర్చుకోవడం ప్రారంభిస్తారు. [ leader ] వుండవలసిన అంతల గురించి నేర్చుకోని

3. సఖివేర్ : ఇందులో విద్యార్థులు ఒక నాయకురాఅక వారు నేర్చుకున్నది ఇతర తరగతుల విద్యార్థులకు నేర్పి అవగాహన కల్పిస్తారు.ఈ విధంగా ఈ వాయిస్ 4 గర్ల్స్ కార్యక్రమం 10 రోజులు కొనసాగుతుంది. ఇది విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుంది. సమాజంలో ధైర్యంగా నిలబడే స్ఫూర్తి విద్యార్థులకు కలుగుతుంది. నారాయణపేట టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్,/జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ దేవసేన తెలిపారు.



# ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణనే లక్ష్యం

- ఎస్పీ డాక్టర్ వినీత్ IPS.
- ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి.




**నారాయణపేట, డిసెంబర్,12(సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ప్రజల్లో భద్రతా భావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాజాపూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, లోకల్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు ఈ ప్లగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, నిర్భయంగా ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం, ఓటు మన హక్కు అనే నినాదాలతో ఈ ప్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే అసాంఘిక శక్తులకు, రౌడీషీటర్లకు బలమైన హెచ్చరిక పంపడమేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా సున్నితమైన మరియు అతి-సున్నితమైన గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ప్రజలకు కీలక సూచనలు చేస్తూ, ముఖ్యంగా క్రిటికల్ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఇతరులను భయపెట్టేందుకు ప్రయత్నించినా, లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడడంలో కేవలం పోలీసుల పాత్రే కాక, ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని ఎస్పీ అన్నారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్సైలు రాముడు, వెంకటేశ్వర్లు, నరేష్, రాజు, శివ శంకర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో పేస్ -2, ఎన్నికల దృష్ట్యా డీజే యజమానులు, ఆపరేటర్లకు కౌన్సెలింగ్,

- బ్యాండోవర్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్



**వికారాబాద్, డిసెంబర్,12(సమయం న్యూస్) :** జిల్లాలో పంచాయతీ ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయడంలో భాగంగా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ,ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని డీజే యజమానులు మరియు ఆపరేటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఏర్పాటు చేసి బ్యాండోవర్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు డీజే నిర్వహకులకు ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అనుమతుల విధానం, మరియు నిషేధిత చర్యల గురించి పూర్తి వివరాలు అందించారు. ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు పూర్తిగా నిషేధం. అటువంటి ర్యాలీలలో డీజే సౌండ్ సిస్టమ్ వాడితే వెంటనే సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. అనుమతి లేకుండా ఎక్కడైనా భారీ శబ్దంతో సంగీత పరికరాలు వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ హెచ్చరించారు.

# ఉమ్మడిఖమ్మంజిల్లాలో సత్తా చాటుకున్న కాంగ్రెస్

- ఉనికి కాపాడుకున్న బి.ఆర్.ఎస్
- రెపరెపలాడని ఎర్రజెండాలు
- వాడిన కమలం
- ఏకగ్రీవాలలో కూడా ముందంజ కాంగ్రెస్ దే

**ఖమ్మం ,డిసెంబర్ 12 : ( సమయం న్యూస్ ):** తొలి దశ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి అధికార పార్టీ కాంగ్రెస్ తన సత్తాను చాటు కుంది. ఇదే సమయంలో ప్రధాన ప్రతిపక్షం బీ ఆర్ ఎస్ తన ఉనికిని కాపాడుతుంది. ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న ఖమ్మం జిల్లా లో ఈసారి స్థానిక బోరులో రెపరెపలాడని ఎర్రజెండాలు , రేపు తెలంగాణలో తామే అధికారుల్లో రాబోతున్నాము అప్పుడప్పుడు చాటుకునే పార్య జనతా పార్టీ గుర్తు కమలం పూర్తిగా వాడిపోయింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి రఘునాధపాలెం, మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు, వైరా, కొణిజర్ల, చింతకాని మండలాలలో మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి. ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల తరహాలో పోటాపోటీగా జరిగాయి. ముమ్మర ప్రచారం మధ్య అభ్యర్థులు భారీగానే పెట్టినట్లు సమాచారం. కాగా ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడం విశేషం. ఇదిలా ఉండగా జిల్లా కేంద్ర ఖమ్మం నగరం కు సమీపంలో గల రఘునాధపాలెం మండలంలో అధికార పార్టీ కాంగ్రెస్ , ప్రధాన ప్రతిపక్షం బి ఆర్ ఎస్ మధ్య పోటీ హెూరాహెూరీ గా సాగింది. మొత్తానికి రఘునాధపాలెం మండలంలో మొత్తం 26 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ గెలిచి , సత్తాను చాటుకుంది. బీ ఆర్ఎస్ 11 గ్రామ పంచాయతీలను కైవసం చేసుకొని , తన ఉనికిని కాపాడుకుంది. ఇక్కడ సిపిఎం విజయం శూన్యం కా గా సిపిఐ ఒక స్థానాన్ని గెలుచుకుంది గెలుచుకుంది. రఘునాధపాలెం మండలంలో మొత్తం 37 గ్రామపంచాయతీలుండగా ముందుగానే ఇక్కడ ఐదు పంచాయతీ సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా గెలుచుకుంది. మధిర మండలంలో కాంగ్రెస్ 18 , బి ఆర్ ఎస్ 6 పంచాయితీలను గెలుచుకోగా ఇక్కడ సిపిఐ శూన్యం కాగా సిపిఎం ఒక స్థానం గెలుచుకుంది. ఎర్రు-పాలెం మండలంలో మొత్తం 31 మొత్తం 31 గ్రామపంచాయతీలు ఉండగా 26 గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్ , కేవలం 5 పంచాయతీలలో బి.ఆర్.ఎస్ వియ్యం సాధించగా వామపక్షాలు పూర్తిగా చతికిల పడ్డాయి. బోనకల్లు మండలంలో మొత్తం 2 2 గ్రామపంచాయతీలు ఉండగా కాంగ్రెస్ 14 , బి ఆర్ ఎస్ 4 పంచాయతీలలో విజయం సాధించాయి. సిపిఎం 3 పంచాయితీలను గెలుచుకుంది. వైరా మండలం లో మొత్తం 22 గ్రామపంచాయతీలు ఉండగా కాంగ్రెస్ పార్టీ 20 పంచాయతీలలో తన సత్తాను ప్రదర్శించగా బీ ఆర్ఎస్ కేవలం 1 ఒక పంచాయతీ మాత్రమే సాధించింది. సిపిఎం కూడా ఒక పంచాయతీని సాధించింది. చింతకాని మండలంలో మొత్తం 28 గ్రామపంచాయతీలకు గాను 14 కాంగ్రెస్ , బీ ఆర్ ఎస్ 3 , సిపిఎం 4 , సిపిఐ 5 పంచాయతీలను గెలుచుకు న్నాయి. కొణిజర్ల మండలంలో మొత్తం 27 గ్రామపం చాయతీలు ఉండగా 18 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ , 3 పంచాయతీలలో బీ ఆర్ ఎస్ , సిపిఎం , సిపిఐ తలా ఒక గ్రామపచాయతీ లను కైవస చేసుకున్నాయి. భారతీయ జనతా పార్టీ కమలం ఖమ్మం జిల్లాలో పూర్తిగా వాడిపోయింది. ఎక్కడ కూడా ఒక సర్పంచ్ స్థానాన్ని సాధించలేకపోయింది. అదేవిధంగా కమ్యూనిస్టుల ఎర్రజెండాలు ఖమ్మం జిల్లాలో రెపరెపలాడకపోయాయి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో సైతం హస్తం దే హవా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో అధికార పార్టీ కాంగ్రెస్ తనదే హవా అంటూ అత్యధిక పంచాయతీలలో గెలుపొందింది. అశ్వాపురం మండలంలో 24 గ్రామ పంచాయతీలకు గాను 15 గ్రామ పచాయతీలలో కాంగ్రెస్ ,9 పంచాయతీలలో బీ ఆర్ ఎస్ , భద్రాచలం లో ఏకైక పంచాయతీని కాంగ్రెస్ గెలుచుకుంది. బూర్గంపాడు మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలకు 10 పంచాయతీలను కాంగ్రెస్ , బిఆర్ఎస్ 5 పంచాయతీలలో విజయం సాధించాయి. చర్ల మండలంలో మొత్తం 26 గ్రామపంచాయతీలు ఉండగా 11 పంచాయతీలను కాంగ్రెస్ , 7 పంచాయతీలను బిఆర్ఎస్, 3 పంచాయతీలను సిపిఐ కైవసం చేసుకోగా 4 పంచాయితీలను ఇతరులు వశ పరుచుకున్నారు. దుమ్ముగూడెం మండలంలో మొత్తం 37 గ్రామపంచాయతీలకు 13 పంచాయతీలలో కాంగ్రెస్ , 5 పంచాయితీలలో బీ ఆర్ ఎస్ ,6 సిపిఎం ,4 సిపిఐ లు విజయ పతాకాన్ని ఎగురవేశాయి. కరకగూడెం మండలంలో మొత్తం 16 గ్రామపంచాయతీలు ఉండగా 9 లో కాంగ్రెస్ ,6 లో బీ ఆర్ ఎస్ , 1 ఇతరులు విజయం సాధించాయి. మణుగూరు మండలంలో మొత్తం 14 గ్రామపంచాయతీలు ఉండగా 8 పంచాయితీ లలో 8 , బీ ఆర్ ఎస్ 2 , సి పి ఎం 1 , సిపిఐ 2 పంచాయితీ లో గెలుపొందారు. పిన పాక మండలం లో 23 గ్రామ పంచాయతీ లకు 14 పంచాయితీ లో విజయం సాధించి తన హవా ను కొనసాగించింది. 6 లో బీ ఆర్ ఎస్ ,1 లో సి పీ ఎం గెలుపు సాధించాయి. ఇతరులు కూడా 2 పంచాయితీలలో గెలుపొందారు. ఈ విధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మొత్తం 192 గ్రామపంచాయతీలకు గాను 136 పంచాయితీలలో విజయం సాధించగా బీ ఆర్ ఎస్ మాత్రం 34 పంచాయితీలను కైవసం చేసుకుంది. అదేవిధంగా సిపిఐ 6 ,సిపిఎం 10 పంచాయతీలను గెలుచుకున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి మొత్తం 15 9 గ్రామపంచాయతీలకు గాను 87 పంచాయతీలను కాంగ్రెస్ , 41 పంచాయతీలను బి ఆర్ ఎస్ గెలుచుకున్నాయి. ఇక భద్రాద్రి కొత్తగూడెంలో సిపిఐ 8 , సిపిఎం 6 చోట్లా గెలపొందాయి. ఈ విధంగా ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక్క పంచాయతీ స్థానాన్ని సాధించలేక బిజెపి కమలం వాడిపోయింది.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, డిసెంబర్ 12 : ( సమయం న్యూస్ )** జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు, 1686 వార్డులకురెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి , నామినేషన్లు స్వీకరించామని అన్నారు. ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని, 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 2023 బ్యాలెట్ బాక్సులు, 1831 పోలింగ్ అధికారులు, 2346 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు. రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నట్లు, ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని కలిసిన నూతన సర్పంచ్లు

- బీఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్లకు
- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి






**తాండూరు నియోజకవర్గం,డిసెంబర్,12(సమయం న్యూస్) :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మరియు పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు శుక్రవారం పైలెట్ రోహిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలువగా.. సర్పంచులుగా గెలుపొందిన వారందరికి శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించారు. మండలాల వారిగా శుక్రవారం కలిసిన సర్పంచుల వివరాలు..బషీరాబాద్ మండలం పర్వతపల్లి, కుప్పనకోట్, కొర్విచేడ్, కొర్విచేడ్ గని, మల్కన్ గిరి, దామర్ చేడ్, కోత్లాపూర్, క్యాద్గిరా, ఇందరచెడ్, గంగ్వార్, అల్లాపూర్, కమసానపల్లి(%వీ%), నవల్గా, గొటిగాకలాన్, మంతటి, కుప్పనకోట్, నీళ్లపల్లి, జమ్లానాయక్ తాండా, నంద్యానాయక్ తాండా తాండూరు మండలం కోటబాసుపల్లి, మిట్టబాసుపల్లి, చింతామణిపట్నం, జిన్గుర్తి, కొత్లాపూర్, సంగెంకలాన్, సిరిగిరిపేట్, పర్వతాపూర్, బెల్కటూర్, అల్లాపూర్ యాలాలఎన్కేపల్లి, పేర్కంపల్లి, దౌలాపూర్, రాఘవాపూర్, నాగసముందర్, దేవనూర్, గోరెపల్లి, పేర్కంపల్లి తాండా, ముకుందాపూర్‌పెద్దేముల్‌రుక్మాపూర్, పాషాపూర్, ఊరెంటితాండా, ఎర్రగడ్డతాండా, బుద్ధారం, బాయిమీది తాండా, మంబాపూర్"

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఎటిసి) శంకుస్థాపన కార్యక్రమానికి నేడు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పరిగికి రాక

- పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి



**పరిగి మున్సిపల్(మం)డిసెంబర్,12(సమయం న్యూస్)**

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఎటిసి) శంకుస్థాపన కార్యక్రమానికి నేడు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రానున్నారని ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పరిగి పట్టణంలో వారి నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఏర్పరిచిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ 2 ఎకరాల్లో 45 కోట్ల తో నిర్మించబోతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి విచ్చేయుచున్నారు అని ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు..ఈ ప్రాంత విద్యార్థులకు టెక్నాలజీ సంబంధించిన కోర్సులు అందించాలి మరియు ఉపాధి కల్పించాలని ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో ఎటిసి కళాశాలలను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా 45 కోట్ల రూపాయలతో పరిగి నియోజకవర్గానికి సంబంధించినటువంటి ఏటీపీ నస్కల్ వద్ద నిర్మిస్తున్నామని తెలిపారు.. రెండు ఎకరాలలో నిర్మిస్తున్న ఎటిసి భవనంలో అన్ని రకాల కోర్సులు అందుబాటులో ఉంచుతామని విద్యార్థులు నైపుణ్య కోర్సులు నేర్చుకున్న తర్వాత మన సమీపంలో నిర్మిస్తున్న లగచర్ల పారిశ్రామిక వాడల్లో పనిచేయుటకు కూడా ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు..అదేవిధంగా నిన్న జరిగినటువంటి మొదటి గ్రామపంచాయతీ విడత పోలింగ్ సందర్భంగా పరిగి నియోజకవర్గంలోని మాహ్మదాబాద్ గండేడ్ మండలాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 75 శాతం సర్పంచ్ అభ్యర్థులు గెలవడం జరిగిందని తెలిపారు. మహమ్మదాబాద్ మండలంలో 22 గ్రామ పంచాయతీలకు 17 కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఇతరులు 5 గెలవడం జరిగిందని

గండీడ్ మండలము లో

మొత్తం - 27 కాంగ్రెస్ - 17, ఇతరులు - 10ఈ విధంగా రాష్ట్రమ ంతటా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తున్నారని రాబోయే మూడో విడత ఎన్నికల్లో కూడా పరిగి నియోజకవర్గంలో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిగి నియోజకవర్గం లో 21 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్లు ఏకగ్రీవం కావడం జరిగిందని తెలిపారు.

# సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ చౌదరిని కలిసిన చిన్ననాటి స్నేహితులు



**ఖమ్మం డిసెంబర్ 12 : ( సమయం న్యూస్ ) :** ఇటీవల ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన నాగండ్ల దీపక్ చౌదరి ను ఆయన టెన్త్ క్లాస్ బాచ్ చిన్ననాటి స్నేహితులు శుక్రవారం కలుసుకుని దీపక్ చౌదరిని ఘనంగా సత్కరించారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ చిన్ననాటి స్నేహితులు అభినందనలు ప్రకటించారు. ఈ సందర్భంగా దీపక్ చౌదరి మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులు తనను ఈ సందర్భంగా కలుసుకొని , సత్కరిస్తూ అభినందనలు తెలపటం చాలా చాలా సంతోషంగా ఉందని , ఇప్పటికి నన్ను గుర్తుంచుకొని , వారంతా నన్ను కలుసు కోవడం , గుర్తుంచుకొని , రావడం అంటే వారి హృదయాలలో నాకు స్థానం కల్పించిన చిన్ననాటి స్నేహితులు పట్ల ఎల్లప్పుడూ సదా స్నేహపూర్వకంగా ఉంటానన్నారు. అదేవిధంగా ఈ స్నేహం కలకాలం కొనసాగే విధంగా అందరం కలిసిమెలసి సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో దీపక్ చౌదరి చిన్ననాటి స్నేహితులు హెచ్ కె టి రహీం , , ఎస్ కే. ఎహసన్ ముస్తకిన్ , షకీల్ , షోయబ్ అహ్మద్ , సుజా , మహమ్మద్ జునైద్ ,ఖాజా , కమల్ లు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు 244 తమ ఓటు హక్కును వినియెగించుకున్నారు.

● నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, డిసెంబర్,12(సమయం న్యూస్):** సర్పంచ్ ఎన్నికల మూడో విడత పోలింగ్ సందర్భంగా మక్తల్ నియోజకవర్గానికి చెందిన మక్తల్, కృష్ణ, నర్వ, ఉట్కూరు, మగనూరు మండలాల్లో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఇప్పటివరకు (12.12.2025) పోస్టల్ బ్యాలెట్ ద్వారా 244 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.ఇంకా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకోని ఫేస్ 3 ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు 13-12-2025 తేదీన, మక్తల్ నియోజకవర్గ పరిధిలోని మక్తల్, కృష్ణ, నర్వ, ఉట్కూరు, మగనూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటలలోపు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.అందరు సంబంధిత ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరడమైనది..


# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటు

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**చెన్నూరు డిసెంబర్ 12( సమయం న్యూస్).:** ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వైద్య సేవలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించి ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్-పిసిసి మెంబర్ యూసుఫ్ ప్రెస్మీట్



**కొడంగల్ మున్సిపల్(మం)డిసెంబర్,12(సమయం న్యూస్)**

వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం లో జరుగుతున్నా అభివృద్ధి పనులను చూసే 25 స్థానాలకు గాను 25 మంది సర్పంచ్ లను ప్రజలు గెలిపించడం జరిగింది.ఈ ఎన్నికలకు ముందు కొడంగల్ నుండి మెడికల్ కాలేజ్ పోతుందని, మొత్తం..ఇక్కడి నుండి విద్యా సంస్థలన్ని లాగచర్ల కు తరలి పోతున్నాయని అందుకోసం కొడంగల్ మండలం లో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓడించాలని చాలామంది ప్రయత్నాలు చేశారు. గ్రామాల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలన మీద నమ్మకం తో, వారు చేస్తున్న అభివృద్ధి పనులను చుసి అన్ని గ్రామ ల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించారు. కొన్ని గ్రామాల్లో ఇటీవల ఇతర పార్టీ ల నుండి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి న అభ్యర్థులు కుడా సర్పంచ్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పోటీలో నిలబడ్డారు.. కానీ ప్రజలు పార్టీ బలపరిచిన అభ్యర్థులకే పట్టం కట్టారు.కొత్త గా సర్పంచ్ గా గెలిచిన అభ్యర్థులు గ్రామాల్లో ప్రజల సమస్య లను పరిష్కరించాలి.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలి.. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథం లో నడిపించుకోవాలి.కొడంగల్ మండలం అప్పయ పల్లి గ్రామం లో అగ్రికల్చర్ యూనివర్సిటీ తొందర్లోనే ప్రారంభం అవుతుంది.అగ్రి కల్చర్ కళాశాల కు సంబందించిన తరగతులు కుడా కొడంగల్ పట్టణం లాహోటి కాలనీ లో త్వరలో నే తరగతులు ప్రారంభం అవుతాయి.కొడంగల్ మండలం లోని హుస్నేన్ పూర్ గ్రామం లో కంపెనీలు పెట్టేందుకు ప్రభుత్వం 100 ఎకరాల భూమిని సేకరిస్తుంది. దాని కోసం ప్రక్రియ కుడా ప్రారంభం అయింది.వెటర్నరీ కళాశాలను కొడంగల్ మండలంలోని ఉంచాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలు లో ఉంది కనుక ఎన్నికల కోడ్ దీని గురించి చర్చిద్దామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. లగచర్ల లో 2000 అసైన్డ్ భూమి ఉంది కనుక అక్కడ పెద్ద మె-ంత్తం లో కంపెనీలను నెలకొల్పేందుకు ముఖ్య మంత్రి ప్రణాళికలు రాచిస్తున్నారు..మొత్తం 6000 ఎకరాలు సేకరించి అక్కడికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారు.ప్రత్యేకంగా లగచర్లలో 450 పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు రేవంత్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు.. ప్రమాదాలు జరిగిన సమయంలో అత్యవసర చికిత్స కోసం, పెద్ద పెద్ద ఆపరేషన్ లు అవసరం పడితే హైదరాబాద్కు వెళ్లే పరిస్థితి రాకుండా ఇక్కడనే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్మాణాత్మక ప్రణాళికలు రచస్తుందని వారు తెలిపారు.తప్పకుండా ఈ మూడు సంవత్సరాలలో కొడంగల్ మండలం అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందని ఆయన భరోసా వ్యక్తం చేశారు.. కొడంగల్ ప్రజలు ఎవరు అధైర్య పడకుండా ఉండి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టినట్టుగానే.. మరి కొన్ని రోజుల్లో జరిగే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కూడా అండగా నిలవాలన్నారు.

# భద్రాచలం-విష్ణుపురం సెక్షన్‌ను తనిఖీచేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



**విష్ణుపురం డిసెంబర్12( సమయం న్యూస్). :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈరోజు అనగా డిసెంబర్ 12, 2025న సికింద్రాబాద్ డివిజన్‌లోని భద్రాచలం స్టేషన్‌తో సహా భద్రాచలం రోడ్డు - విష్ణుపురం సెక్షన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్ .గోపాలకృష్ణన్ మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా ఉన్నారు.శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌లో తనిఖీని ప్రారంభించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఎ.బి.ఎస్.ఎస్)లో భాగంగా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌లో రూ. 25.41 కోట్ల వ్యయంతో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు, అదనపు కవర్ ఓవర్ ప్లాట్‌ఫామ్, లిఫ్ట్‌ల ఏర్పాటు, వెయిటింగ్ హాల్, ముఖభాగం భవనం మరియు సర్క్యులేటింగ్ ఏరియాకు మెరుగుదలలు ఉన్నాయి. జనరల్ మేనేజర్ కు రాబోయే ప్రయాణీకుల సౌకర్యాలకు గురించి సవివరంగా వివరించడమైనది. పునరాభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జనరల్ మేనేజర్ భద్రాచలం రోడ్డులోని క్రూ లాబీని తనిఖీ చేసి, లోకో పైలట్ మరియు ట్రైన్ మేనేజర్ లకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమీక్షించారు. ఆయన సిబ్బందితో కూడా సంభాషించి, రోజువారీ పనిలో సాధారణంగా ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు మరియు వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్‌లపై ప్రయాణీకుల సౌకర్యాలను జనరల్ మేనేజర్ పరిశీలించారు. స్టేషన్‌లోని వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ (ఓ.ఎస్.ఓ.పి) స్టాల్‌ను కూడా ఆయన పరిశీలించారు. జనరల్ మేనేజర్ ను అనేక మంది ప్రజా ప్రతినిధులు కలసి తమ విజ్ఞప్తులను అందజేశారు. శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ భద్రాచలం రోడ్ - విష్ణుపురం సెక్షన్‌లో నిర్వహించిన వివరణాత్మక రియర్ విండో తనిఖీలో ట్రాక్‌లు, వంతెనలు మరియు సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన భద్రతా అంశాలను పరిశీలించారు. జనరల్ మేనేజర్ శీతాకాలం దృష్ట్యా భద్రతా మార్గదర్శకాలను పాటించాలని మరియు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.



# పారదర్శకతను పెంచే దిశగా ప్రత్యేక పోర్టల్

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాల పల్లి డిసెంబర్12( సమయం న్యూస్) :** శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, పంచాయతి రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర శాఖలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ శాఖలకు ఏ పథకం కింద ఎంత నిధులు కేటాయించబడ్డాయి, ఏ పనులు చేపట్టారు, వాటి పురోగతి ఎంత, పూర్తి చేయాల్సిన గడువు, ప్రారంభం కాని పనులు, కాంట్రాక్టర్ల సమస్యలు, స్థల సంబంధిత ఇబ్బందులు వంటి అన్ని అంశాలను ఒకే వేదికలో సమగ్రంగా పొందుపరుస్తూ పోర్టల్ రూపొందించామని తెలిపారు. పోర్టల్‌ను పరిశీలించి ఈ ఈలు మూడు రోజుల్లో ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని, ఇచ్చిన సూచనల ఆధారంగా పోర్టల్ కు తుదిరూపం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ పోర్టల్ వల్ల పనుల యొక్క పర్యవేక్షణ సులభతరం అవుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఇంజినీరింగ్ శాఖకు ప్రత్యేక ఐడీ కేటాయించి పోర్టల్‌లో లాగిన్ అయ్యే సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ అధికారుల సలహాలు, సూచనల ఆధారంగా పోర్టల్‌ను మెరుగుపరిచి తుది వెర్షన్ విడుదల చేస్తామని, అనంతరం అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన పనుల వివరాలు, కేటాయించిన నిధులు, పురోగతి వంటి వివరాలను పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, తిరుపతి రావు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్ , పంచాయతి రాజ్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ శ్వేతా, జాతీయ రహదారుల డీఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# "స్వచ్ఛ ఏవం యు హరిత రేటింగ్"కు జిల్లా నుండి 8 పాఠశాలలు ఎంపిక

● జిల్లా కలెక్టర్ అభినందన

**కరీం నగర్ డిసెంబర్12( సమయం న్యూస్).:** స్వచ్ఛ ఏవం యు హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లా నుండి 8 పాఠశాలలు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాయి. ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే అభినందించారు. ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ స్థాయిలో జిల్లా పాఠశాలలు స్వచ్ఛ ఏవం హరిత రేటింగ్ కు ఎంపిక ఎందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ రేటింగ్ కోసం నిర్దేశించిన 6 కాంపోనెంట్లను పూర్తిగా అమలు చేసి ప్రతి విభాగంలో నూరు శాతం మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. అందుకు అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈఓ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ఎంపికైన పాఠశాలలు ... గ్రామీణ విభాగంలో 1. MPUPS కొండాపూర్, చిగురుమామిడి 2. MPUPS ఇస్లాంనగర్ UM, తిమ్మాపూర్ 3. MPUPS కాసారం, గంగాధర. 4. ZPHS ఒద్యారం, గంగాధర 5. ZPHS పచ్చునూర్, మనకొండూర్ 6. ZPHS అన్నారం, మనకొండూర్ 7. PMSHRI MPUPS ధర్మారం, జమ్మికుంట 8. GHS కుమ్మర్వాడి, కరీంనగర్.

# అండర్ 19 ఆసియా కప్ 2025లో భారత్ శుభారంభం





అండర్ 19 ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసింది. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆతిథ్య యూఏఈ జట్టును 234 పరుగుల భారీ తేడాతో చిత్తుచేసింది. ఈ విజయంలో వైభవ్ సూర్యవంశీ మెరుపు ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయి ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వైభవ్ సూర్యవంశీ కేవలం 95 బంతుల్లో 171 పరుగులు సాధించగా.. భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఈ 400 ప్లస్ స్కోరు అండర్-19 వన్డేల్లో భారత్‌కు అత్యధికం కాగా.. అండర్-19 ఆసియా కప్ చరిత్రలోనే అత్యధిక స్కోరుగా నిలిచింది. బీహార్లోని సమస్తిపూర్‌కు చెందిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ, యూఏఈ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్సర్లు, 9 ఫోర్లు బాదాడు. అండర్-19 స్థాయిలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ 30 బంతుల్లో అర్ధ సెంచరీ, కేవలం 56 బంతుల్లో సెంచరీ పూర్తి చేయడం విశేషం. 9 ఫోర్లు, 14 సిక్సర్లతో కూడిన అతని 171 పరుగుల ఇన్నింగ్స్, యూత్ వన్డేల్లో భారత్ తరఫున రెండో అత్యధిక స్కోరుగా నిలిచింది. 2002లో అంబటి రాయుడు ఇంగ్లాండ్‌పై చేసిన అజేయ 177 పరుగులు అగ్రస్థానంలో ఉంది. వైభవ్ ఆరోన్ జార్జ్ (69)తో కలిసి 212 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. సూర్యవంశీతో పాటు విహాన్ మల్హోత్రా (69), ఆరోన్ జార్జ్ (69) అర్ధ సెంచరీలతో రాణించారు. ఆ తర్వాత వేదాంత్ త్రివేది (38), అభిజ్ఞాన్ కుందు (32 నాటౌట్), కనిష్క్ చౌహాన్ (28) ధాటిగా ఆడటంతో భారత్ 400 పరుగుల మార్కును దాటింది. 434 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో యూఏఈ జట్టు ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. 4 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి, త్వరత్వరగా కీలక వికెట్లు పడగొట్టుకుంది. 48 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే యూఏఈ తరఫున పృథ్వీ మధు (50), ఉద్దిష్ సూరి (78 నాటౌట్) పోరాడి అర్ధ సెంచరీలు నమోదు చేశారు. ఈ ఇద్దరూ కలిసి 85 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పినా, లక్ష్యం మరీ పెద్దది కావడంతో ఫలితం లేకపోయింది. నిర్ణీత 50 ఓవర్లలో యూఏఈ 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ 234 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టోర్నీని ఆత్మవిశ్వాసంతో ప్రారంభించింది.

### 171 పరుగులతో వైభవ్ సూర్యవంశీ ఊచకోత

దుబాయ్ వేదికగా అండర్- 19 ఆసియా కప్ 2025 ప్రారంభమైంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్?లో భారత్-యూఏఈ తలపడ్డాయి. ఈ మ్యాచ్?లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. టీమ్‌ఇండియా చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. దీంతో భారత్ అరుదైన రికార్డ్ సృష్టించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ, భారత్?ను మొదట బ్యాటింగ్?కు ఆహ్వానించింది. సూర్యవంశీతోపాటు అరోన్ జార్జ్ (69 పరుగులు), వివాన్ మల్హోత్ర (69 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 భారీ స్కోర్ సాధించింది. అండర్ 19 విభాగంలో టీమ్‌ఇండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఈ క్రమంలో యువ భారత్ 21ఏళ్ల రికార్డ్‌ను బద్దలుకొట్టింది. ఈ మ్యాచ్‌కు ముందు 2004లో టీమ్‌ఇండియా చేసిన 425 పరుగులు టాప్?లో ఉండేది. ఈ ఏడాది వైభవ్ సూర్యవంశీ అత్యుత్తమ ఫామ్?లో దూసుకుపోతున్నాడు. మ్యాచ్ ఏదైనా, ఫార్మాట్ ఏదైనా, ప్రత్యర్థి ఎవరైనా వైభవ్ మాత్రం అస్సలు తగ్గేదేలే అన్నట్లు ఆడుతున్నాడు. సెంచరీ బాదడమే తన పని అన్నట్లు బంతిని కసితీరా బాదేస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంతరీతో సత్తాచాటిన అతడు, తాజా మ్యాచ్‌లోనూ శతకంతో మెరిశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకు న్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. రెండో వికెట్‌కు అరోన్ జార్జితో కలిసి వైభవ్ 146 బంతుల్లో 212 పరుగులు జోడించాడు. టీమ్‌ఇండియా ఇన్నింగ్స్‌లో చివర్లో వేదాంత్ త్రివేది (38 పరుగులుబీ 34 బంతుల్లో, 3x4) ఆకట్టుకున్నాడు. అభిజ్ఞాన్ కుందు (32 పరుగులు 17 బంతుల్లో, 3x4, 1x 6), కాన్సిక్ చౌహాన్ (28 పరుగులు 12 బంతుల్లో, 1x4, 3x6) మెరుపులు మెరిపించారు. యూఏఈ జట్టు బౌలర్లలో ఉద్దిశ్ సురి, యుగ్ శర్మ చెరో 2, షలోమ్ డిసౌజ, యాయిన్ రాయ్ తలో 1 వికెట్ తీసుకున్నారు. కాగా, ఈ మ్యాచ్?లో భారత్ 234 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఛేదనలో యూఏఈ ఓవర్లన్నీ ఆడి 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. చివర్లో ఉద్దిశ్ సూరి (78లి) రాణించాడు. పృథ్వీ మధు (50) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. టీమ్‌ఇండియా బౌలర్లలో దీప్‌వశ్ 2, కిషన్ కుమార్, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# మళ్లీ ఒలింపిక్స్ బరిలోకి రెజ్లర్ వినేశ్ ఫొగాట్



ప్రముఖ ఇండియన్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ శుక్రవారం కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన రిటైర్‌మెంట్‌ను వెనక్కు తీసుకుంటున్నానని, 2028 ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. పారిస్ ఒలింపిక్స్‌లో నిర్దేశిత వెయిట్ కంటే 100 గ్రాములు ఎక్కువ ఉండడంతో వినేశ్ ఫొగాట్ (31 ఏళ్లు)ను అనర్హులిగా ప్రకటించి, ఫైనల్‌లో ఆడనివ్వలేదు. రన్నరప్ పతకం కూడా ఇవ్వలేదు. దీనితో ఆమె బరువైన హృదయంతో రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. వాస్తవానికి ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన తొలి భారతీయ మహిళగా వినేశ్ ఘనత సాధించారు. కానీ ఆమె ఒలింపిక్స్ మెడల్ కల పారిస్ ఒలింపిక్స్‌లో చెదిరిపోయాయి. ఈ నేపథ్యంలో దాదాపు 18 నెలల తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఎమోషనల్ పోస్టు పెట్టారు. తన రెజ్లింగ్ కెరీర్‌ను తిరిగి ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పారిస్ ఒలింపిక్స్‌తో మీ కెరీర్ ముగిసిందా అని చాలా మంది అడుగుతూనే ఉంటారు. చాలా కాలంగా ఈ ప్రశ్నకు నా దగ్గర సమాధానం లేకుండా పోయింది. నేను నా రెజ్లింగ్ మ్యాట్ నుంచి, ఒత్తిడి నుంచి, అంచనాల నుంచి, చివరికి నా సొంత ఆశయాల నుంచి కూడా దూరంగా ఉండాల్సి వచ్చింది. కానీ ఇన్నేళ్లలో మొదటిసారిగా నేను కాస్త ఊపిరిపీల్చుకోగలిగాను. నా సుదీర్ఘ ప్రయాణంలోని ఎత్తుపల్లాలను అర్థం చేసుకోవడానికి నేను కొంత సమయం తీసుకున్నాను. నేను కెరీర్?లో ఎన్నో ఎత్తులు చూశాను. అందులో ఈ ప్రపంచం ఎన్నడూ చూడని హృదయ విదారకర ఘటనలు, త్యాగాలు ఎన్నో ఉన్నాయి. ఇదంతా చూసిన తర్వాత నేను ఓ సత్యాన్ని తెలుసుకున్నాను. నేను ఇప్పటికీ ఈ రెజ్లింగ్ క్రీడను ప్రేమిస్తున్నాను. నేను ఇప్పటికీ పోటీ చేయాలని అనుకుంటున్నాను. ఇన్నేళ్ల నిశ్శబ్దంలో నేను మరిచిపోయిన ఓ విషయాన్ని మళ్లీ కనుగొన్నాను. అదేమిటంటే 'నాలో ఆ ఫైర్ ఇప్పటికీ ఉంది'. క్రమశిక్షణ, దినచర్య, పోరాటం- అది నా స్వభావంలోనే ఉంది. నేను ఎంత దూరం పయనించినా, అందులో ఒక భాగం రెజ్లింగ్ మ్యాట్‌పైనే ఉండిపోతుంది. అందుకే నేను ఎలాంటి భయాలు లేకుండా, పరిస్థితులకు లొంగిపోకుండా 2028 లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతున్నానని తెలిపారు. వినేశ్ ఫొగాట్ గతేడాది హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజక వర్గం నుంచి పోటీ చేసి 6,000 ఓట్ల తేడాతో గెలిచారు. దీనితో ఆమె ఓ వైపు రాజకీయ జీవితం గడుపుతూనే, మరోవైపు రెజ్లింగ్‌పై దృష్టి సారించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒలింపియన్ వినేశ్ ఫొగాట్, రెజ్లర్ సోమ్‌వీర్ రథీని వివాహం చేసుకున్నారు. వారికి 2025 జులైలో ఒక మగ బిడ్డ జన్మించాడు. ఈ విధంగా చూస్తే, తల్లి అయిన తరువాత తిరిగి బరిలోకి దిగుతున్న ఎలైట్ భారతీయ అథ్లెట్ల జాబితాలో వినేశ్ చేరనున్నారు. వినేశ్ తన తాజా ఇన్‌స్టా పోస్టులో తన చిన్నారి బాబు గురించి కూడా ఓ విషయం చెప్పారు. "ఈసారి నేను ఒంటరిగా నడవడం లేదు. నా కొడుకు కూడా నా జట్టులో చేరుతున్నాడు. అతనే నాకు అతిపెద్ద ప్రేరణ. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో అతనే నా చీర్‌లీడర్" అని అన్నారు.

# భారత్ దారుణ ఓటమికి అనేక కారణాలు




తొలి టీ20లో దక్షిణాఫ్రికా జట్టుపై వంద పరుగులకు పైగా తేడాతో నెగ్గిన భారత్ రెండవ T20 మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. తెలుగు తేజం తిలక్ వర్మ (62) హాఫ్ సెంచరీ చేసినప్పటికీ, ఇతరుల నుంచి సహకారం లేకపోవడంతో ఇండియాకు ఓటమి తప్పలేదు. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగులు చేసింది. అయితే ఛేజింగ్‌కు బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. గాయం నుంచి కోలుకున్న శుభ్‌మన్ గిల్ డకౌట్ అయ్యాడు. టాస్ గెలిచిన తర్వాత కూడా ఇండియా తప్పుడు నిర్ణయాల కారణంగా ఘోరంగా ఓడిపోయింది. భారత్ మొదటి 2 ఓవర్లలోనే స్టార్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వికెట్లు కోల్పోయింది. మూడో స్థానంలో అక్షర్ పటేల్‌ను పంపించారు, అతను పవర్‌ప్లేలో అంచనాలను అందుకోలేకపోయాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెగ్యూలర్‌గా వచ్చినట్లు మూడో స్థానంలో బ్యాటింగుకు వచ్చి ఉంటే, అతని 30- 40 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ మ్యాచ్‌కు ప్లస్ అయ్యేది. అక్షర్ నంబర్ 3కి రావడంతో తిలక్ వర్మతో సహా అందరు బ్యాట్స్‌మెన్‌ల స్థానాలు కిందకు జరిగాయి. ఫినిషర్ పాత్ర పోషించే శివమ్ దూబే ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఎవరైతే పవర్ హిట్టర్, స్టార్ బ్యాటర్ కాదో అతడ్ని కీలక స్థానంలో బ్యాటింగ్ కు దింపడంతో మిగతా బ్యాటర్ల స్థానాలు మారాయి. భారత T20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేలవమైన ఫామ్ కంటిన్యూ చేస్తున్నారు. గిల్ ఖాతా తెరవకుండానే డకౌట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 5 పరుగులు చేశాడు. ఈ ఏడాది గిల్ ఒక్క T20 అర్ధ సెంచరీ కూడా చేయలేదు. కెప్టెన్ సూర్య T20 సగటు ఈ సంవత్సరం కేవలం 14.4గా ఉంది. గిల్, సూర్యకుమార్ బాధ్యతగా ఆడకపోవడం ఇండియా ఓటమికి ఒక ప్రధాన కారణం. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, 7.3 ఓవర్లలో భారత్ స్కోరు 67/4. ఆ సమయానికి భారత జట్టు 12.3 ఓవర్లలో 147 పరుగులు చేయాల్సి ఉంది. అలాంటి సమయంలో ఏ బ్యాటర్ వచ్చినా జట్టు వేగంగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు సాధిస్తాడని ఆశిస్తుంది. కానీ హార్దిక్ ఆ సమయంలో చాలా నెమ్మదిగా ఆడాడు. 23 బంతుల్లో హార్దిక్ పాండ్యా 20 పరుగులు చేశాడు. ఇది భారత జట్టుకు మరింత భారంగా మారింది. భారత జట్టు ఓటమికి పునాది మొదటి ఇన్నింగ్స్‌లోనే పడింది. T20 జట్టులోని ఇద్దరు భారత ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఘోరంగా విఫలమయ్యారు. వీరిద్దరూ కలిసి ప్రత్యర్థి జట్టుకు 99 పరుగులు సమర్పించుకున్నారు. బుమ్రా 4 ఓవర్లలో 45 పరుగులు ఇవ్వగా, అర్ష్‌దీప్ తన ఓవర్లలో ఏకంగా 54 పరుగులు ఇచ్చాడు. ఓ ఓవర్ లో అయితే అర్షదీప్ ఏకంగా 7 వైడ్ బాల్స్ వేశాడు. అక్షర్ పటేల్ మూడో ఓవర్లోనే, అది కూడా కీలకమైన 3వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. పవర్‌ప్లేలో వచ్చి వేగంగా బ్యాటింగ్ చేయాల్సి ఉండగా, ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ వరకు 17 బంతులు ఆడిన అక్షర్ పటేల్ కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. అక్షర్ పటేల్ ఇన్నింగ్స్ వేగాన్ని పెంచలేకపోయాడు. 21 బంతుల్లో 21 పరుగులు మాత్రమే చేయడంతో తరువాత బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. దాంతో మిగతా బ్యాటర్లు కీలక సమయంలో పరుగులు రాబట్టలేకపోయారు.

# ఫామ్‌లో ఉన్న వారిని విస్మరించడం పై బీసీసీఐ సీరియస్

ప్రస్తుతం భారత టీ20 జట్టు ఎంపికలో నిలకడ లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ముఖ్యంగా భారత జట్టు హెడ్ కోచ్‌గా ఉన్న గౌతమ్ గంభీర్ టాలెంటెడ్, ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను పట్టించుకోకుండా తనకు నచ్చిన ఆటగాళ్లకు మాత్రమే ప్లేయింగ్ 11 లో ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశంపై బీసీసీఐ అధికారులు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. గంభీర్ ఎంపికలో అత్యంత వివాదాస్పదంగా మారిన అంశం%ౌ% సంజు సామ్సన్ లాంటి టాలెంట్ పక్కన పెట్టడం. సంజూ సామ్సన్ 2024 లో వరుసగా 3 సెంచరీలు సాధించి మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ, అతనికి నిరంతరం అన్యాయం జరుగుతోందని విమర్శకులు అంటున్నారు. దీనికి విరుద్ధంగా గత 21 టీ20 ఇన్నింగ్స్‌లలో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయని శుభ్‌మన్ గిల్‌కు మాత్రం నిరంతరం ఓపెనర్‌గా అవకాశాలు ఇస్తున్నారు. దీని వెనుక%ౌ% 2026 టీ20 వరల్డ్ కప్ తర్వాత భారత జట్టుకు మూడు ఫార్మాట్‌లకు ఒకే కెప్టెన్‌ను నియమించాలనే బీసీసీఐ ఆలోచన ఉండవచ్చని సమాచారం. బ్యాట్స్‌మెన్ల ఎంపిక మాత్రమే కాక, బౌలర్ల ఎంపికపైనా విమర్శలు వస్తున్నాయి. యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆస్ట్రేలియా సిరీస్, ఆసియా కప్ వంటి ముఖ్యమైన మ్యాచ్‌లలో పక్కన పెట్టి, అతని స్థానంలో హర్షిత్ రాణాకు నిరంతరం అవకాశాలు ఇచ్చారు. హర్షిత్ రాణా నిలకడగా ఎక్కువ పరుగులు ఇచ్చినా, అర్ష్‌దీప్‌ను కేవలం బ్యాకప్ బౌలర్‌గా మాత్రమే ఉపయోగించడంపై బీసీసీఐ అధికారులు గంభీర్‌ను సూటిగా ప్రశ్నించారు. ఫామ్‌లో ఉన్న అర్ష్‌దీప్‌ను పక్కన పెట్టడం చాలా చెత్త సెలక్షన్ అని ఒక బీసీసీఐ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత సౌతాఫ్రికా సిరీస్‌లో అర్ష్‌దీప్‌ను ఆడిస్తున్నా, అతను పవర్‌ప్లేలో బాగా వేసినా, ఆ తర్వాత ఇబ్బంది పడుతున్నాడు. ఫామ్‌లో ఉన్నప్పుడు అతనికి ఇచ్చిన విరామమే ఈ సమస్యకు కారణమని భావిస్తున్నారు. ఈ కారణాలన్నీ దృష్టిలో ఉంచుకుని, ఒకవేళ టీమిండియా సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌ను కోల్పోతే, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ముస్తాక్ అలీ ట్రోఫీలో అదరగొట్టిన నితీష్ కుమార్ రెడ్డి





నితీష్ కుమార్ రెడ్డి సంచలనం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సూపర్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి దుమ్మురేపాడు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్సెస్ మధ్యప్రదేశ్ మధ్య జరిగిన పోరులో కీలకమైన హ్యాట్రిక్ సాధించి ఆంధ్ర జట్టును గెలుపు దిశగా నడిపించాడు. ఆంధ్ర జట్టు కేవలం 112 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ.. నితీశ్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ ప్రదర్శనతో మధ్యప్రదేశ్‌ను ఛేజింగ్‌లో ఆదిలోనే దెబ్బతీశాడు. ఆంధ్ర తరఫున ఆడుతున్న నితీశ్ కుమార్ రెడ్డి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి తన తొలి టీ20 హ్యాట్రిక్‌ను నమోదు చేసుకున్నాడు. నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌కు వచ్చి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్ లోని మూడో ఓవర్‌లో చివరి మూడు బంతులకు వరుసగా వికెట్లు తీసి ఈ ఘనత సాధించాడు. హర్ష్ గాక్లీని ఔవుట్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. తరువాత బంతికి హర్‌ప్రీత్ సింగ్ భాటియాను కీపర్ క్యాచ్ ద్వారా వెనక్కి పంపాడు. చివరి బంతికి, ఐపీఎల్‌లో ఆర్సీబీ కెప్టెన్‌గా ఉన్న రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నితీశ్ రెడ్డి ఈ ట్రిపుల్ స్ట్రైక్‌తో మధ్యప్రదేశ్ స్కోరు 14/3గా మారింది. నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో కూడా రాణించాడు. 112 పరుగుల స్వల్ప స్కోరు వద్ద ఆంధ్ర జట్టు ఆలౌట్ అయినప్పటికీ, నితీశ్ ఆ జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. నితీశ్ 27 బంతుల్లో 25 పరుగులు చేసి, ఆంధ్ర జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి దోహదపడ్డాడు. కాగా నితీశ్ ఈ హ్యాట్రిక్‌కు ముందు, తన టీ20 కెరీర్‌లో 37 మ్యాచ్‌లలో కేవలం 8 వికెట్లు మాత్రమే తీశాడు. 2/17 ఉత్తమ ప్రదర్శనగా ఉంది. ఈ హ్యాట్రిక్‌తో నితీశ్ తన బౌలింగ్ పరాక్రమాన్ని నిరూపించుకున్నాడు.

# సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రైక్స్

## అఖండ-2లో బాలయ్య శివతాండవం



బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘ-ర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశమైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిస్తాయి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.




## వారణాసి తరవాత మహేశ్‌తో వంగా డైరెక్షన్?




సూపర్ స్టార్ కృష్ణ నట వారసుడిగా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన మహేష్ బాబు, తొలి సినిమాతోనే తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలో ఉన్న అగ్రశ్రేణి స్టార్స్‌లో ఒకరిగా తన స్థానం పటిష్టం చేసుకున్నాడు మహేష్. ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ సినిమా 'వారణాసి'తో ప్రపంచవ్యాప్తంగా తన సత్తా చూపించేందుకు సన్నద్ధమవుతున్నారు.. 'వారణాసి'తో వచ్చే ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి తన తదుపరి కెరీర్ ఎలాన్‌ను మహేష్ అత్యంత జాగ్రత్తగా రూపొందిస్తున్నాడు. బాలీవుడ్ నుంచి పలువురు టాప్ డైరెక్టర్లు మహేష్ కోసం కథలు సిద్ధం చేసినప్పటికీ, ప్రస్తుతం ఆయన ఎవరి కథనూ వినట్లేదని తెలిసింది. ఇదిలా ఉండగా, ఒకప్పుడు సందీప్ రెడ్డి వంగా ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తుందని అనుకున్నా కూడా ఆ సినిమా అనుకోని కారణాల వల్ల ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఆ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అయ్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రభాస్‌తో స్పిరిట్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న సందీప్ రెడ్డి వంగా, మహేష్ కోసం గతంలో చెప్పిన కథను మళ్లీ తీసుకొచ్చినట్లు సమాచారం. మహేష్ ,ఆయన భార్య నమ్రత కలిసి ఆ కథను పూర్తిగా చర్చించి, మహేష్ ఇమేజ్‌కి ఇది బాగా సరిపోతుందని భావించినట్టు తెలుస్తోంది. దీంతో సందీప్‌ను పిలిపించి సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా కొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది.

## 3 రోజెస్..వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ




తెలుగు ఓటీటీ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.



## దివి బికినీ బ్లాస్ట్

బిగ్ బాస్ బ్యూటీ దివి వాద్యా అంటే మనందరికీ ఒక క్యూట్ ఇమేజ్ మైండ్ లో ఉంది. ఆమె నవ్వు, మాటతీరు, పద్ధతిగా కనిపించే డ్రెస్సింగ్ స్టైల్ ఆమెకు ఒక ప్రత్యేకమైన ఫాలోయింగ్ ను తెచ్చిపెట్టాయి. కానీ నిన్న ఆమె తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఫోటోలు చూసి ఫ్యాన్స్ ఒక్కసారిగా సర్ ప్రైజ్ అయ్యారు. గతంలో కూడా గ్లామరస్ గా కనిపించింది. కానీ ఈసారి అంతకుమించి అనేలా షాక్ ఇవ్వడం వైరల్ అవుతోంది. ఎప్పుడూ లేనిది దివి ఇంత బోల్డ్ గా కనిపించడం వెనుక కారణం ఏంటా అని అందరూ చర్చించుకుంటున్నారు.సముద్ర తీరంలో బ్లూ కలర్ బికినీలో ఆమె దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. అయితే, దీన్ని అందరూ చూస్తున్నట్లుగా కేవలం ఒక 'గ్లామర్ షో' లాగానో, లేక సినిమా అవకాశాల కోసం విసిరిన గాలం లాగానో చూడలేం. ఈ ఫోటోలలో ఆమె బాడీ లాంగ్వేజ్ గమనిస్తే ఒక కొత్త విషయం అర్థమవుతుంది. ఇది సినిమా ఇండస్ట్రీకి పంపుతున్న సిగ్నల్ కంటే, తనకు తాను చెప్పుకుంటున్న ఒక స్టేట్ మెంట్ లా ఉంది. ఇన్నాళ్లు తన చుట్టూ ఫ్యాన్స్ గీసిన 'హెూమ్లీ' అనే గీతను చెరిపేసుకుని, తన సొంత వ్యక్తిత్వాన్ని స్వేచ్ఛగా ప్రకటిస్తున్నట్లుంది. నా శరీరం, నా ఇష్టం, నా కాన్ఫిడెన్స్ అని ధైర్యంగా ప్రపంచానికి చాటిచెబుతున్నట్లుగా ఆమె ఆటిట్యూడ్ కనిపిస్తోంది. ఒక సెలబ్రెటీగా, ఇన్ని రోజులు ఒక ఇమేజ్ లో ఉండి, హఠాత్తుగా ఇలాంటి ఫోటోలు షేర్ చేయాలంటే చాలా ధైర్యం కావాలి. జనం ఏమనుకుంటారో, ట్రోల్ చేస్తారేమో అనే భయాలను పక్కనపెట్టి, తనకు నచ్చినట్లుగా, తాను కంఫర్టబుల్ గా ఉ ండటంలోనే అసలైన ఆనందం ఉందని ఆమె నిరూపిస్తోంది. ఇది ఇతరులను మెప్పించడానికి కాకుండా, తన కోసం తాను తీసుకున్న నిర్ణయంలా ఉంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**